

విద్యార్థులకు ప్రయోజనం కలిగించాలి

- ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, ఒడితలసతీష్ కుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విదేశాల్లో విద్యా ఉపాధి అవకాశాలు అపరిమితంగా ఉన్న దృష్ట్యా వారికి సహకారం అందించాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కోరారు. ఆదివారం హనుమకొండ నయీమ్ నగర్ లో యూఎస్ అడ్మిషన్స్ సంస్థను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఆసక్తితో ఉన్నత విద్యను అభ్యసించడానికి ముందుకు వస్తున్నారని ఈ సంస్థ వారికి సరైన సలహాలు ఇచ్చి తోడ్పడాలని కోరారు. విద్యారంగానికి సంబంధించి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో తెలంగాణ విద్యార్థులు ముందుంటున్నారని యూఎస్ అడ్మిషన్ సంస్థ అలాంటి అత్యున్నతమైన సహకారాన్ని అందించాలని కోరారు. విద్యారంగంలో దశాబ్దాలుగా ఉన్న వేణుమాధవ్ సంస్థను ప్రారంభించడం సంతోషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కార్పొరేటర్ చెన్నం మధు, సీనియర్ జర్నలిస్టులు మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, శివకుమార్, పివి మదన్ మోహన్ రావు, బద్దిరాజు గణేష్, పొట్లపల్లి శ్రీనివాసరావు, గంగు ఉపేంద్ర శర్మ,దాసరి కష్టారెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, ఏసిపి జూపల్లి శివరామయ్య, టి. బుచ్చిబాబు, వివిధ విద్యాసంస్థల అధినేతలు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అన్ని వార్డులకు సమానంగా నిధులు

- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని అన్ని వార్డులకు సమానంగా నిధులు ఇస్తామని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని ఏడు, ఎనిమిది, 12 వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలను ఒక్కొక్క వార్డుకు రూ.50 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆ పనులను కౌన్సిలర్లు అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రజల సమక్షంలో ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ నిధులతో అత్యవసర పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, జనార్ధన్, వార్డు ఇన్‌చార్జిలు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

అటవీ ఉత్పత్తుల కొనుగోలు ప్రారంభం

- జీసీసీ మేనేజర్ జాటోత్ దేవ్

నవతెలంగాణ- తాడ్వాయి



తాడ్వాయి మండలంలో అటవీ ఉత్పత్తుల కొనుగోలు ప్రారంభమైందని జిసిసి మేనేజర్ జాటోత్ దేవ్ తెలిపారు. ఆదివారం ఆదివాసి గ్రామాలలో ఇప్పపువ్వు, అడవి ఉత్పత్తులు సేకరిస్తున్న ఆదివాసి కుటుంబాల తో కలిసి వారికి అడవి ఉత్పత్తుల సేకరణపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిసిసి మేనేజర్ జాటోత్ దేవ్ మాట్లాడుతూ... శాస్త్రీయ పద్ధతిలో ఇప్పపువ్వు, ముష్టి గింజలు, తేనె, చీపుర్లు చింతపండు చిల్లగింజలు, ఉసిరి, తప్సి జిగురు మొదలగు అటవీ ఉత్పత్తులను సేకరించాలని అవగాహన కల్పించారు. అడవి ఉత్పత్తులను దళారులకు తక్కువ ధరకు విక్రయించే రాదని పేర్కొన్నారు. జిసిసి ద్వారానే కొనుగోలు చేసి ఆదివాసి కుటుంబాలకు ఆర్థికంగా లబ్ది చేకూరేలా సహాయ పడు తుందన్నారు. తేనే రూ. 225, విప్పపువ్వ రూ. 30, చింతపండు రూ. 70, విషముష్టి గింజలు 45 రూపాయలు, చిల్లగింజలు 35 రూపాయలు, గిరిజనులు తాము సేకరించిన ఉత్పత్తులను గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘాలకు కొనుగోలు కేంద్రంలో, నిత్యవసర వస్తు విక్రయ శాలలలో ధరల రశీదు పొందాలని తెలిపారు. అటవీ ఉత్పత్తులను బయట విక్రయించొద్దని సూచించారు. గిరిజన గ్రామాల్లో వందనం వికాస్ కేంద్ర అటవీ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి సిబ్బంది, ఆదివాసి గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సింగరేణి ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని కాకతీయ కాలనీలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణి పాల్గొన్నారు. కేటికే ఓ సీ-2 ప్రభావిత గ్రామాలైన ఫకీర్ గడ్డ, గడ్డిగానిపల్లి, బెడ్డలపల్లి, ఖాసింపల్లి, ఆకుదారి వాడ, వేషాలపల్లి, సుభాష్ కాలనీ, రామ్ నగర్, కాకతీయ కాలనీ తదితర గ్రామాలలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారిని దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసింది. సుమారు 1300 మందికి సూపర్ స్పెషలిస్ట్ వైద్యులైన శ్వాసకోశ వైద్య నిపుణులు, ఎముకల, కీళ్ల వైద్యనిపుణులు, గర్భిణీ కోశ వ్యాధి నిపుణులు, చర్మవ్యాధి నిపుణులు, చెవి ముక్కు గొంతు వ్యాధి నిపుణులు, జనరల్ వైద్యులు సింగరేణి ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ నేతృత్వంలో వైద్య సేవలు అందించారు. ఉచితంగా రక్త, మూత్ర, ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఏరియా జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, స్థానికులు మెడికల్ క్యాంపు సందర్భంగా తమ దష్టికి తెచ్చిన ప్రతి విషయాన్ని వీలైనంతవరకు తాము పరిష్కరిస్తామని, తమ పరిధిలో లేని విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు రాష్ట్రానికి, దేశానికి బొగ్గు అవసరాలను దష్టిలో ఉంచుకొని సంస్థతో మమేకమై సహకరించడంతోనే సంస్థ ముందుకు పోతున్నదని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశాలు, సహాయ సహకారాలతో, సంస్థ సిఎస్ఆర్ నిధులతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు, విజయవంతంలో భాగస్వాములైన ఓసి -2 అధికారులను, ఉద్యోగులను అభినందించారు. అంతకు ముందు మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామాలకు తాత్కాలికంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడమే కాకుండా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని కోరారు. ఫకీర్ గడ్డ ఏరియాలో ప్రజల సౌకర్యార్థం సింగరేణి నిధులతో స్టేడియం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, ఎస్ఓటు జీఎం బి. వెంకటయ్య, ఏజీ ఎం ఎస్. రామలింగం, ఏజీఎం ఎస్. జోతి, కేటీకే ఓసిటు ప్రాజెక్ట్ ఆఫీసర్ టి .వెంకట రామిరెడ్డి, కెటికె ఓసిటు గని మేనేజర్ భిక్షమయ్య, డిజీఎం సివిల్ కె. సత్యనారాయణ, వార్డ్ కౌన్సిలర్లు ఆకుదారి మమత, సరళ రాజలింగు, శ్రీనివాస్, మురళీధర్, టిబిజికేఎస్ యూనియన్ నాయకులు బడితల సమ్మయ్య, ఏఐటీయూసీ నాయకులు మోట పలుకుల రమేష్ , మహమ్మద్ షరీఫ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

సోమవారం 10 ఏప్రిల్ 2023

తేనేటీవ్ విందుకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రంలో మండల యువత అధ్యక్షులు కటకం అశోక్ ఇటీవల గృహప్రవేశం చేయగా అనివార్య కారణాలతో గృహప్రవేశం రాలేకపోవడంతో ఆదివారం సాయంత్రం మంథని ఎమ్మెల్యే డి శ్రీధర్ బాబు కటకం అశోక్ ఇంటికి వెళ్లి ఆయన ఇచ్చిన తినేటి విందుకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంటజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పార్టీయే బలం..ప్రజలే నా బలగం...

- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- దేశాన్ని రక్షించగల నాయకుడు కేసీఆర్
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఎర్రబెల్లి ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధే
- మంత్రి సత్యవతి రాథోడ్







నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీయే బలం ప్రజలే నా బలగమని, కార్యకర్తలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి, పెద్దవంగర గ్రామాల్లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం, ప్రజల ఆశీస్సులతో రాష్ట్రాన్ని అభివద్ధిలో ముందంజలో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. దీనికి రాష్ట్రానికి కేంద్రం ప్రకటిస్తున్న అవార్డులే నిదర్శనం అన్నారు. దేశాన్ని రక్షించగల ఒకే ఒక్కడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధిలో దేశానికి దిక్సూచిగా మారాయని పేర్కొన్నారు. ప్రధాని మోడీ రాష్ట్రాలకు రావాలసిన నిధులను చెల్లించకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ తెలంగాణకు ఏమీ చేయలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం వారి ఉనికి కాపాడుకోడానికే చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అమలవుతున్న పింఛన్లు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ అమలు చేస్తున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. ఇంటి స్థలం ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం గహలక్ష్మి పథకం కింద రూ. 3 లక్షలు ఇవ్వబోతుందన్నారు. అర్హులైన ప్రతి దళితుడికి దశల వారీగా దళిత బంధు అందిస్తామని తెలిపారు. నిత్యావసర ధరలు పెంచి, బీజేపీ పేదల నడ్డి విరుస్తున్నదని, ఆ పార్టీ వాళ్లు వచ్చి ఓట్లు అడిగితే గ్యాస్ ధరలు తగ్గించి ఓట్లు అడగాలని ప్రజలకు సూచించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని ఎద్దేవా చేశారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆం కృషి చేస్తున్నారని తెలిపారు. నాయకులు పార్టీ బలోపేతానికి సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని యువత, మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు కుట్టు మిషన్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. పాత గ్రామ పంచాయతీలే కాక, కొత్తగా ఏర్పడ్డ 3,146 గ్రామ పంచాయతీలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టానని వ్యాఖ్యానించారు. మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి కోసం మంత్రి వరాల జల్లు కురిపించారు. అన్ని గ్రామాలకు అంతర్గత రోడ్లు, గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్లు, ఉన్న రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చానని చెప్పారు. ప్రతి గ్రామలో చెరువులను బాగు చేసి, సీఎం కేసీఆర్ దయ వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా దాదాపు అన్ని చెరువులను నింపి, రెండు పంటలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన కరెంటు, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, మిషన్ భగీరథ వంటి ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం దేశానికే గర్వకారణంగా నిలిచిందన్నారు. పార్టీని భారీ మెజార్టీతో గెలి పించాలని కార్యకర్తలను సూచించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి ఆత్మీయ సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు ముఖ్యమంత్రి సందేశాన్ని పార్టీ శ్రేణులకు వినిపించారు. నెల్లుట్ల సర్పంచ్ చెట్ల సరూప భూపాల్ రెడ్డి జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. కాగా సర్పంచ్ మంత్రి ఎర్రబెల్లని కలవగా ఆయన ఘనంగా శాలువాతో సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు. ఆమె ఈనెల 17న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు స్వీకరించనున్నారు. అనంతరం ఇటీవల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు మంత్రి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ తో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు.

అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడారు. ఎర్రబెల్లి ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి జరుగుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు అదృష్టవంతులని, ఎర్రబెల్లి రూపంలో మీకు మంచి ఎమ్మెల్యే దొరికారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మార్గనిర్దేశంలో మంత్రి ఎర్రబెల్లి పని చేస్తూ, దేశంలోనే ఉత్తమ మంత్రిగా నిలిచారని కొనియాడారు. అలాంటి నాయకుడికి, పార్టీకి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, నాయకులు ముత్తినేని శ్రీనివాస్, నెహ్రూ నాయక్, శ్రీరామ్ సంజయ్ కుమార్, సర్పంచులు గాజుల శోభ ప్రసాదరావు, భీమా నాయక్, సునావత్ లక్ష్మి, జలగం లక్ష్మి, పద్మ, తార, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, ఎర్ర సబిత, బానోత్ వెంకన్న, కనుకుంట్ల వెంకన్న, సుధాకర్, రాజు, లింగమూర్తి, విజయ్ పాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ముజీబ్, సోమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్ప్రింగ్ స్ప్రీ వసంతోత్సవం

- ఆకట్టుకున్న ఈవెంట్లు..
- పలువురు డైరెక్టర్లతో విద్యార్థుల చిట్‌చాట్





నవతెలంగాణ-కాజీపేట





వరంగల్ జాతీయ సాంకేతిక విద్యాలయం (నిట్)లో మూడు రోజులపాటు జరిగిన వసంతోత్సవ స్ప్రింగ్ స్ప్రే కళాధ్వని వేడుకలు ఆదివారం అట్టహాసంగా ముగిసాయి. వివిధ కళాశాల నుండి హాజరైన విద్యార్థులతోపాటు నిట్ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య వేడుకలో పాల్గొని ఈవెంట్లను తిలకించారు. స్ప్రింగ్‌స్ప్రీ 2023 లో భాగంగా ఫిల్ కమిటీ నిర్వహించిన డైరెక్టర్స్ కట్ ఈవెంట్‌కి విరాటపర్వం తెలుగు సినిమా డైరెక్టర్ వేణు ఊడుగుల హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎంచుకున్న లక్ష్యం వైపుగా సాధన తో ముందుకు వెళితే అవకాశాలు వస్తాయని, సినిమా రంగంలో కష్టపడితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చన్నారు. ప్రతిభను వెలికి తీసి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పెళ్లిచూపులు, ఈ నగరానికి ఏమైంది చిత్రాల దర్శకులు తరుణ్ భాస్కర్ అంబేద్కర్ లర్నింగ్ సెంటర్ లో ఏర్పాటుచేసిన విద్యార్థులతో చిట్ చాట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కళాశాలలో చదువుకునే సమయంలో సినిమాలపై ఎక్కువ ఆసక్తి ఉండేదని, డైరెక్టర్ను కాకపోతే చెఫ్ అయ్యేవాడినని అన్నారు. రాబోయే రోజుల్లో మంచి చిత్రాలు నిర్మించి వరంగల్ నగరానికి మంచి గుర్తింపు తీసుకొస్తానన్నారు. ప్రతి విద్యార్థి ఏదీ సాధించలేని అనే ఆలోచనతో కాకుండా లక్ష్యాన్ని చేదిస్తాను అని ఆలోచనతో ముందుకెళ్లాలన్నారు. అనంతరం హెూప్ ఫర్ టుమారో నావిగేషన్ లైఫ్ ఛాలెంజెస్ అండ్ ఫైండింగ్ స్ట్రెంత్ విథిన్ అనే అంశంపై సైకాలజిస్ట్ విశేష్ మాట్లాడారు. ప్రస్తుత జీవితంలో ప్రతి ఒక్కరిపై ఒత్తిడి పెరుగుతుందని, ప్రతి అంశాన్ని ఒత్తిడిగా తీసుకోకుండా సులువుగా మార్చుకోవాలి అన్నారు. నిజజీవితంలో ఎదురయ్యే సవాళ్లను జయించడానికి దృష్టి సారించాలన్నారు.

ఆకట్టుకున్న ఈవెంట్లు..

ఫుడ్ ఫీస్ట్ : 80 సెకండ్లలో ఐదు రకాల మిఠాయిలు తిన్నవారికి బిర్యానీ ప్యాకెట్ ఉచితంగా అందించే ఈవెంట్ విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకుంది. కేటాయించిన సమయంలో ఐదు రకాల మిఠాయిలను తినడానికి విద్యార్థులు పోటీపడ్డారు. అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఈవెంట్ నిర్వాహకులు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

మోహన్ సిస్టర్స్ ప్రో షో : నిట్ ప్రాంగణంలోని మైదానంలో రాత్రి ఏర్పాటుచేసిన ప్రోషో కార్యక్రమానికి ప్రముఖ సింగర్స్ మోహన్ సిస్టర్స్ హాజరై పాటలతో విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. దాదాపు రెండు గంటల పాటు జరిగిన కార్యక్రమంలో మోహన్ సిస్టర్స్ పాటలకు విద్యార్థులు నృత్యాలు చేశారు. అనంతరం డీజే స్నాటెక్స్ ప్రదర్శన విద్యార్థులు ఆకట్టుకుంది.

వెనుదిరిగిన విద్యార్థులు

నిట్ 2023 వసంతోత్సవం మూడు రోజుల పాటు నిర్వహించగా ఆదివారంతో స్ప్రింగ్ స్ప్రే వేడుకలు ముగిశాయి. ఈవెంట్లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆనందోత్సాహాల మధ్య విద్యార్థులు వెనుతిరిగారు.

సీపీఐ(ఎం), సీపీఐ ఉమ్మడి సమావేశానికి

తరలివెళ్లిన సీపీఐ(ఎం) శ్రేణులు

నవతెలంగాణ-జనగామ



హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన సీపీఐ(ఎం)-సీపీఐ ఉమ్మడి సమావేశానికి జనగామ నుండి సీపీఐ(ఎం) శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. సంబంధిత వాహనాలను జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో సిపిఎం, సిపిఐ పార్టీల ఉమ్మడి రాష్ట్ర సమావేశం సందర్భంగా బహిరంగ సభ ఏర్పాటు చేశారన్నారు. దేశంలో మతోన్మాద విధానాలననుసరిస్తూ ప్రజలపై భారాలు వేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు జరుగుతాయన్నారు. భవిష్యత్తులో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఆందోళనలు, ప్రజా పోరాటాలు బీజేపీ ప్రభు త్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, మతోన్మాదానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించడానికి ఉభయ కమ్యూనిస్టు పార్టీల సమావేశం నాంది పలుకుతుందని అన్నారు. ఐక్య ఉద్యమాలకు రూపకల్పన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి వెంకటరాజ్యం, ఇర్రి అహల్య, రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు పొత్కనూరి ఉపేందర్, జోగు ప్రకాశ్, సుంచు విజేందర్, బుక్యా చందు నాయక్, పొదల నాగరాజు చిట్యాల సోమన్న, గంగాపురం మహేందర్ బిట్ల గణేష్, తూడి దేవదానం, దడిగే సందీప్, రామావత్ మీట్యా నాయక్, పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, మంగ భీరయ్య చీర రజిత కొండ వరలక్ష్మి, తేజావత్ గణేష్, అజ్మీరా సురేష్, శంకరయ్య, శివ, ఉమాలక్ష్మీ, నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘాలను బలోపేతం చేయాలి

- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



రైతుల హక్కులను కాపాడటం కోసం రైతు సంఘాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్ష తన జరిగింది. ముఖ్యఅతిథిగా సామచంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. వ్యవ సాయం రైతులు వారి హక్కులు నేటికీ అమలుకు నోచుకోకుండా హరించ వేయబడుతున్నాయని అన్నారు. దీని పర్యవసానంగా దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు అనుహ్యంగా పెరిగిపోతున్నాయన్నారు. రైతుల ఆత్మహత్యలకు రైతు కుటుంబాల బలవణ్మరణాలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలని అన్నారు. ఈనెల 11వ తేదీన మండల కేంద్రంలో నిర్వహించే 87వ అఖిల భారత కిసాన్ సభ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో రైతాంగ పోరాటంతోనే ఫలితాలను సాధించామని తెలిపారు. ప్రతి రైతు బిడ్డ రైతు సంఘానికి ఆదర్శం కావాలని విస్తృత ప్రచారం చేయాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ,తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ మండల కమిటీ సభ్యులు క్యాతం సూర్యనారాయణ, కడారి నాగరాజు, సోమ మల్లారెడ్డి మహేందర్, నరసింహ, మారబోయిన సారయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ, అనాథ విద్యార్థులకు విద్య ఫౌండేషన్ కృషి అభినందనీయం

- చీఫ్ విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ/హనుమకొండ



హనుమకొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హాల్‌లో విద్య ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం ప్రతిభా పురస్కారాల వేడుకను ఫౌండేషన్ వ్యవస్థాపకులు జిల్లా దివ్యాంగుల కోఆర్డినేషన్ మెంబర్ బిల్లా మహేందర్ అధ్యక్షతన ఆదవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ భాస్కర్ హాజరై మాట్లాడుతూ దివ్యాంగ, అనాథ విద్యార్థుల కోసం విద్యా ఫౌండేషన్ గత తొమ్మిది సంవత్సరాలుగా కషి చేయడం గొప్ప విషయమని అన్నారు. మహేందర్ కవిగా, ఉపాధ్యాయుడిగానే కాకుండా దివ్యాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు. అనంతరం 2021- 22 పదవ తరగతిలో అత్యధిక మెరిట్ సాధించిన 20 మంది దివ్యాంగ, అనాధ విద్యార్థులకు విద్య ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలతో పాటు ఒక్కొక్కరికికి రూ.1016, మెమంటో, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. దివ్యాంగ, అనాథలకు సేవలందిస్తున్న ఐదుగురికి సేవా పురస్కారాన్ని అందజేశారు. కుడా చైర్మన్ సుందర్‌రాజన్‌యాదవ్ మాట్లాడుతూ విద్య ద్వారా విద్యార్థుల్లో వెలుగులు నింపుతున్న విద్య ఫౌండేషన్ సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు,పెద్ది వెంకట నారాయణగౌడ్, ప్రముఖ కవయిత్రి ఫణి మాధవి, కన్నోజు, హన్మకొండ ఐఆర్పి సెక్టోరియల్ అధికారి బోయినపల్లి రాధ, రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రామలక్ష్మి, ఫౌండేషన్ గౌరవ సలహాదారులు గురజాల తిరుపతి రెడ్డి, డాక్టర్ లక్కిరెడ్డి, సత్యం ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ - శాయంపేట



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు విమర్శించారు. మండలంలోని నేరేడుపల్లి, అప్పయ్యపల్లి, గొల్లపల్లి, ప్రగతి సింగారం, ఆరేపల్లి గ్రామాలలో ఆదివారం హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా సత్యనారాయణరావు పాల్గొని ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయల కమిషన్లు సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులు తీసుకొని బాగుపడ్డారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే భూకబ్జా అక్రమాలు చేసి వందల కోట్ల రూపాయల సంపాదించుకున్నాడని, తనకు మాత్రం ప్రజలే వందల కోట్ల ఆస్తి అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎన్ని కోట్లు ఖర్చు చేసినా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల చేతిలో ఓడిపోవడం ఖాయమని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలిచేది కాంగ్రెస్ పార్టీ జెండా అని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపల్లి రవీందర్, నిమ్మల రమేష్, మిట్టపల్లి సతీష్, కట్టయ్య, రాజు, భాస్కర్, పైడి, ఆదిరెడ్డి, అశోక్, సాంబరెడ్డి, రత్నాకర్, సతీష్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వేలేరు



మండలం లోని షోడాషపల్లి ఎస్ఎస్ ఫంక్షన్ హల్‌లో నిర్వహించ నున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు మరిజె నర్సింగరావు కోరారు. ఆదివారం షోడాషపల్లి లోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వేలేరులో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ఇంచార్జి ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు రానున్నారని తెలిపారు. జడ్పీటీసీ చాడ సరిత విజేందర్ రెడ్డి మాట్లాడుతూ... కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు. కార్యకర్తల్లో నూతనోత్సాహం నిపేందుకే ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కీర్తి వెంకటేశ్వర్లు మాట్లా డుతూ... మండలంలోని కార్యకర్తల సమస్యలు తెలుసుకుని వారి సమ స్యలను పరిష్కరించడానికి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్లె వెంకటేశ్వర్లు, మండల కో ఆప్షన్ సభ్యులు జానీ, మండల సమన్వయకర్త మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు గొవింద సురేష్, పెరబోయిన రవియాదవ్, వివిధ గ్రామాల గ్రామశాఖలు అధ్యక్షుడు పోలు తిరుపతి, నార్లగిరి ప్రవీణ్, సంపత్, దశరథం, మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష తేదీలు కాదు కేసీఆర్ ప్రభుత్వాన్నిమార్చాలి : వైఎస్సార్‌టీపీ

నవతెలంగాణ-భూపాలపల్లి

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్‌పై నిరుద్యోగుల పట్ల కెసిఆర్ వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం వద్ద ఆదివారం కేసీఆర్ దిష్టి బొమ్మను వైయస్సార్ టీపీ జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నిరుద్యోగులు, విద్యార్థుల కోసం తమ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల టీసేవ్ కార్యాచరణ ఏర్పాటు చేసిందన్నారు. స్వరాష్ట్రంలో నీళ్లు, నిధులు నియామకాలన్నీ ఒక్క కేసీఆర్ కుటుంబానికే దక్కాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన లీకేజీ పై మళ్లీ అవినీతి ఆరోపణలు ఉన్న అధికారులను సిట్ పేరుతో విచారణ కమిటీ వేస్తే మెరిట్ ఉన్న విద్యార్థులకు న్యాయం జరగదని అన్నారు. సిట్ కాదు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలన్నారు. ఎగ్జామ్స్ రాసి నష్టపోయిన ప్రతి నిరుద్యోగికి రూ.లక్ష ఆర్థిక సహాయం ప్రకటించాలన్నారు. కెసిఆర్ ఎన్నికల హామీలు అమలు చేయాలన్నారు. లీకేజ్ ప్యాకేజీల ద్వారా ఐటీ శాఖ పరిపాలనలో విఫలమైందని, మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు ,పట్టణ అధ్యక్షుడు రమేష్ రాజు, యూత్ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ క్రాంతి, సోషల్ మీడియా ఇన్చార్జ్ రమేష్ రాజు బీసీ సెల్ అధ్యక్షులు కుమారస్వామి భూపాలపల్లి మండల అధ్యక్షుడు నరేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ శ్రీనివాస్ సంతోష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు



సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : వైఎస్సార్‌టీపీ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

బిశ్వాల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఖాళీగా ఉన్న లక్షా 91వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మారంరెడ్డి కౌటిల్ రెడ్డి మాట్లాడారు. టీఎస్పీఎస్ సీ పేపర్ లికేజి బోర్డు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూపీ ఎస్సి తరహాలో పక్కద్బందీగా పరీక్షలు నిర్వహించాలని కోరారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. సీఎం కేసీఆర్ మాయమాటలు నమ్మే రోజులు పోయాయాని అన్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మారంరెడ్డి కౌటిల్ రెడ్డి మాట్లాడారు. టీఎస్పీఎస్ సీ పేపర్ లికేజి బోర్డు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూపీ ఎస్సి తరహాలో పక్కద్బందీగా పరీక్షలు నిర్వహించాలని కోరారు.



ఐకేపీ వివోఏల సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఐకేపీ వివోఏ యూనియన్ నాయకులు జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబును ఆదివారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వివోఏలు మాట్లాడారు. రూ. 3.900తో చాలీచాలని వేతనాలతో బ్రతుకుతున్నామని ప్రభుత్వం నుండి కనీస వేతనం రూ.26 వేలు మంజూరు చేయాలని విన్నవించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని. రూ.10 లక్షల సాధారణ బీమా అందించాలని కోరుతూ సమ్మె నోటీసు అందజేయడం జరిగిందన్నారు.వివోఏ డిమాండ్లు నెరవేరేవరకు సమ్మె ఏప్రిల్ 6 నుండి 16 వరకు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోతే 17నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐకెపి వీవోఏ యూనియన్ నాయకులు సజన్, అవినాష్, లక్ష్మీనారాయణ, పెద్ద మల్లయ్య, రోజా, రజిత పాల్గొన్నారు.



అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- ప్రజాసంఘాల నాయకులు

నవతెలంగాణ-మంగపేట

ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, మన్యసీమ పరిరక్షణ సమితి(డోలుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్యపై మండలంలోని ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, అంబేద్కర్ యువజన సంఘాల జిల్లా నాయకుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బిజెపి దళితమోర్చా ములుగు జిల్లా ఉపా ధ్యక్షులు జాడి రాంబాబు, ఏజెన్సీ దళితుల సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి శ్రీనివాసు విలేకర్లతో వేర్వేరుగా మాట్లాడుతూ.. గొప్ప వీరయ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు సోదరభావంతో పరస్పరం కలిసి మెలిసి జీవిస్తున్నారని గిరిజనులు, గిరిజనేతరుల మధ్య సోదరభావాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న గొప్ప వీరయ్యపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి అంబేద్కర్‌ను కించపరిచేలా మాట్లాడడం అంబేద్కర్ విగ్రహ ఏర్పాట్లు అడ్డుకోవడం శోచనీయమన్నారు. మరొసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే వీరయ్యపై దేశద్రోహం, రాజద్రోహం కేసులు నమోదు చేసి ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

ఈస్టర్ వేడుకలు, రన్ ఫర్ జీసస్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని బెగ్లూర్ , రాపల్లికోట గ్రామాల లో ఆదివారం యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరం, సూరారం జీసస్ మిరాకిల్ చర్చ్‌ల్లో పాస్టర్స్ జోసెఫ్ , లూకా ప్రకాష్ , సురేష్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను రన్ ఫర్ జీసస్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. అనంతరం శాంతి ర్యాలీ నిర్వహించగా పాస్టర్ జోషఫ్ జెండా ఊపి ప్రారంభించి అందరకి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెగ్లూర్, సూరారం, రాపల్లికొట గ్రామ సంఘ పెద్దలు, పలు గ్రామాల విశ్వాసులు, జీసస్ లవ్స్ ప్రేయర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ములుగు జెడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి

నవతెలంగాణ -తాడ్వాయి

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ములుగు జెడ్పీ వైస్ చైర్మన్ బడి నాగజ్యోతి అన్నారు. ఆదివారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ మాదిరెడ్డి సంపత్ రెడ్డి, తుడుందెబ్బ మండల కార్యదర్శి కొప్పుల జగన్, పార్టీ శ్రేణులు, గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నాగజ్యోతి మాట్లాడుతూ పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సిసి రోడ్డు పనులు పూర్తయ్యాక శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.





వైస్ చైర్మన్ కు ఘనంగా సన్మానం

మండలంలోని కాల్వపల్లి గ్రామంలో 100% అన్ని సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేసిన ములుగు జిల్లా వైస్ చైర్మన్ బడే నాగజ్యోతికి తుడుందెబ్బ మండల కార్యదర్శి కొప్పుల జగన్, స్థానిక సర్పంచ్ సంపత్ రెడ్డి లు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులతో కలిసి ఆదివారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల నెరవేర్చినందుకు ప్రజల తరఫున కతజ్ఞతలు తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అభివద్ధి పతంలో నడిపించుటలో ఎనలేని కషి చేశారని కొనియాడారు. ఆమె వెంట జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు చల్ల రజనీకర్ రెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పీరీల నరేష్, చల్ల రజనీకర్ రెడ్డి, గ్రామ పెద్దలు గోపనబోయిన కొమరయ్య, కొప్పుల బాబురావు, పీరీల చలమయ్య, ఎర్రగొల్ల కష్టయ్య, హనుమయ్య, అన్నపురం రాజు గౌడ్, కుమార్, తదితరులు ఉన్నారు.

బండారిగూడెంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ -మహదేవ్పూర్



పలిమల మండలంలోని ముకునూరు గ్రామానికి అమ్లెట్ గ్రామమైన బండారిగూడెం లో ఆదివారం పలిమెల ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. గ్రామంలో తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన గ్రామస్తులతో సమావేశమై మాట్లాడుతూ మావోయిస్టులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరం అని హెచ్చరించారు. వన్య ప్రాణులను చంపడం నేరమని, అందుకు కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. ఎండాకాలం నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఉదయమే పనులకు వెళ్ళిన వారు ఎండ వేడి తగలకుండా చూసుకోవాలని, ఎక్కువగా నీరు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బస్వరాజుపల్లి(మేరపల్లి) గ్రామంలో ఆదివారం సర్పంచ్ చెరుకు కుమారస్వామి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. మార్త మొగిలి జ్ఞాపకార్థంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు మార్త శ్రీనివాస్. సుధాకర్. ప్రభాకర్. దాసరి రాములు, గడ్డం నర్సింగం, బండారి దేవేందర్, కురుమిళ్ళ తిరుపతి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రిముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగామంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇఫ్తార్ విందు ఇచ్చారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు ఉపవాస దీక్షలు చేస్తున్న స్మరణ వారికి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రకాశ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్, జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రామ్మోహన్రావు, రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్ శశిభూషణ్, కాంగ్రెస్ నాయకులు వామన్ రావు, శ్రీనివాస్ రెడ్డిరవిచంద్ర, రాఘవేంద్రయాత్, మండల అధ్యక్షులు కటకం అశోక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ సర్పంచులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల లోక్ అదాలత్ వాయిదా

నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు 10 న ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రైతు వేదికలో జరగాల్సిన లోక్ అదాలత్ కార్యక్రమం వాయిదా పడినట్లు మండల విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య తెలిపారు. మండలంలోని పసర గ్రామంలో ఆదివారం రామచంద్రయ్య విలేకరులతో మాట్లాడారు. కొన్ని అనివార్య కారణాలవల్ల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక వాయిదా పడిందన, వినియోగదారులు సహకరించాలని కోరారు. తిరిగి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు మళ్ళీ ప్రకటన వెలువరిస్తామని తెలిపారు.

తాడ్వాయి : నేడు సోమవారం ములుగు జిల్లా వెంకటాపూర్ (ములుగు- వెంకటాపూర్) మండల కేంద్రంలో నిర్వహించే విద్యుత్ వినియోగదారుల సదస్సు(లోక్ అదాలత్) వాయిదా వేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు నిర్వహించే విద్యుత్ వినియోగదాల లోక్ దాలత్ అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని, విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

సామాజిక న్యాయవేదిక కుమ్మర (ప్రజాపతి) జిల్లా అధ్యక్షుడిగా అషాడపు దేవేందర్

నవతెలంగాణ - ములుగు



సామాజిక న్యాయ వేదిక కుమ్మర (ప్రజాపతి) ములుగు జిల్లా అధ్యక్షులు గా అషాడ పుదేవేందర్ ను సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవియాదవ్ ఆదివారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆషాడపు దేవేందర్ సామాజిక కార్యమాలలో కుమ్మరలను ఐక్యం చేసి, చైతన్యం చేయ డంలో సేవలు అందించారన్నారు. దేవేందర్ సేవలు గుర్తించి జిల్లా అధ్యక్షులు గా నియమించినట్లు కోరే రవి యాదవ్ తెలిపారు.

సింగరేణిని నిర్వీర్యం చేస్తున్న బీఆర్ఎస్ : బీజేపీ

నవతెలంగాణ-భూపాలపల్లి



సింగరేణి వ్యవస్థను నిర్వీర్యపరుస్తూ కార్మికులను అయోమయానికి గురి చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు కేసిఆర్‌కు కార్మికులు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కన్నం యుగంధర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కన్నం యుగంధర్ మాట్లాడుతూ గతంలో లక్ష పైచిలుకు ఉద్యోగాలతో కళకళలాడిన సింగరేణి సంస్థ నేడు కేవలం 40,000 కార్మికులతో వేలవెలబోతుందని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగాలు ఉండవన, యాంత్రీకరణ విధానాలు ఉండవని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పి నేడు ఓపెన్ కాస్ట్‌ల పేరుతో కార్మికులను తొలగిస్తోందన్నారు. సింగరేణి సంస్థను ప్రైవేటు పరం చేస్తారని కేంద్ర ప్రభుత్వంపై నెపం నేడుతూ రాజకీయ పబ్బం గడుపుతోందన్నారు. సింగరేణి సంస్థలో కేంద్ర ప్రభుత్వం వాటా 49 శాతం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతంగా ఉందని అలాంటప్పుడు సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ప్రైవేటీకరణ చేయడం సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సింగరేణి సంస్థను కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలో ప్రవేటీకరణ చేయ బోమని మోడీ స్పష్టంగా చెప్పారన్నారు. రానున్న సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశంతో కార్మికుల జీవితాలతో బీఆర్ఎస్ చెలగాటమాడుతోందన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్ష రాలుగా ఉన్న కవిత సింగరేణి సంస్థలో అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2023-24 బడ్జెట్ లో 1650 కోట్ల రూపాయలు సింగరేణి సంస్థ కోసం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు3500 కోట్ల డిపాజిట్లు ఉండే సింగరేణి సంస్థ నేడు 10వేల కోట్ల అప్పుల్లో ఉందని దినికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబమే అని అన్నారు. సిఎస్ఆర్ నిధులను సింగరేణి ప్రాంతా లలో అభివృద్ధి కోసం ఖర్చు చేయకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే ఇక్కడున్న ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. భూపాలపల్లి ప్రాంతాన్ని సింగరేణి నిధులతో అబివృద్ధి చేసుకోవాల్సిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ చోద్యం చూస్తూ ఈ ప్రాంత అభివద్ధికి స హకరించడం లేదని, ముఖ్యమంత్రి కుటుంబం చేతిలోనే సింగరేణి బందీ అవుతుందనిఅన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు చేపట్టిన ధర్నాలో సింగరేణి కార్మికులు ఎక్కువగా పాల్గొన లేదని, కార్మికుల నుండి స్పందన కరువైందని అన్నా రు. రానున్న రోజుల్లోబీఆర్ఎస్‌కు తగిన గుణపా ఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంగల రాజేందర్, బట్టు రవి, ఉనుకోండ రామకష్ణ,,కాంబాల రాజయ్య ,కుమార్ గీసా సంపత్, ఇచ్చంతుల విష్ణు, ఐలుకోమురయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఈడి లైట్స్ పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూర్బా గాంధీ విద్యాలయ ఆవరణలో సరియైన కరెంటు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందికి గురవుతున్నారు. విషయం తెలుసుకున్న మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ ఆదివారం ఆ విద్యాలయానికి ఎల్ఈడి లైట్స్ పంపిణీ చేశారు. విద్యాలయాలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు, విద్యాలయంలో వారం నుండి వాటర్ సమస్య ఉండటంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ఉన్నత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.



కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా జయరాంరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మైల జయరాంరెడ్డి రెండవ సారి నియామకమయ్యారు. ఆదివారం మండలంలోని మల్లూరులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తల నుండి అభిప్రాయాల సేకరణ చేసి మైల జయరాం రెడ్డి రెండవ సారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఆయనతో పాటు ఉపాధ్యక్షులుగా గాదె శ్రావణ్ కుమార్, ఆకుతోట వెంకన్న, వర్కింగ్ కమిటీ ప్రసిడెంట్ గా చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్, కొంకతి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శులుగా కారుపోతుల నర్సయ్య గౌడ్, ఏంపల్లి సమ్మయ్య, సహాయ కార్యదర్శిగా సర్వయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పూర్తి స్థాయి మండల కమిటీని త్వరలో నియమించున్నట్లు తెలిపారు.

వారాల కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలి : చంద్రశేఖర్

నవతెలంగాణ - హసన్‌పర్తి



ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారాల కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలని వారాల కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో విష్వక్సేన సేవా సమితి స్వచ్ఛంద సంస్థ కళ్యాణ మండపంలో సంఘం హనుమకొండ శాఖ అధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు పాపిశెట్టి నర్సింహరాములు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోరిగింజ శ్రీరాములు, రాష్ట్ర అధ్యక్షులు గాజుల చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. వారాల కులస్తులందరు సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలన్నారు. వారాల కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రాలలో వారాల కుల సంఘ భవనాలు నిర్మించాలన్నారు. ఆర్థికంగా వెనకబడిన కుల సభ్యులకు చేయూతను అందించడమే కాకుండా విద్యలో వెనకబడిన విద్యార్థులకు ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర కమిటీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల రాజులు, రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, పావుషెట్టి వెంకటేశం, కాంచెట్టి గంగాధర్, కొండమీది సుభాష్, దుబల రాజేష్, ఉప్పుటూరి విజయ్ కుమార్, రాష్ట్ర కోశాధికారి పాపిషెట్టి రమణయ్య, రాష్ట్ర కార్యదర్శి గుందమీడి రవీందర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సంజీవ్, జిల్లా ఉపాధ్యక్షులు దూబల సురేష్, హనుమకొండ అధ్యక్షులు గంట సాంబయ్య, అశిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణలత, హసన్‌పర్తి అధ్యక్షులు గౌరిషెట్టి సత్యనారాయణ, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు ముక్త కృష్ణ, సంఘం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సీతక్క ఆర్థికసాయం

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలం లోని జగ్గన్న పేట గ్రామానికి చెందిన కన్నబోయిన రాజక్క ఆదివారం మరణించింది. ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. అనంతరం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గోవిందరావుపేట మండలంలోని ఇప్పలగడ్డ గ్రామానికి చెందిన రవీందర్ ఇటీవలే మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్,గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్తా నేని సదానందం,కిసాన్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బత్తినీ సాంబయ్య,యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొడారి శ్రీకాంత్, కావటి రవి,అశోక్,శ్రీనివాస్,శ్రీనివాస్,కంది దేవేందర్ రెడ్డి, నునేటి కుమార్, మధు,సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-గణపురం

చిన్న తనం నుండి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం ను చేసుకున్నారు. విశ్వభారతి విద్యానికేతన్ 2003 2004 బ్యాచ్ చెందిన విద్యార్థులు ఏకమై ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్రి రాజు, గోగుల సతీష్ రెడ్డి, తంగళ్ళపల్లి చక్రధరచారి, సహదేవ్, కృష్ణ, మనోహర్, కమలాకర్ రెడ్డి, శ్రీధర్ మనోహర్, వాసు గాజర్ల అనిల్. నాగరాజు, సత్యం రాజు సురేష్ రవళి, సమత మమత, శ్రావణి, కళా ప్రపూర్ణ, విజయ తదితరులు పాల్గొన్నారు



ఒడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షులుగా శివరాత్రి సారయ్య

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఒడ్డెర సంఘం కార్యాలయంలో ఆదివారం ఒడ్డెర సంఘం మండల నూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా శివరాత్రి సారయ్య, ఉపాధ్యక్షులుగా మోటపోతుల రమేష్, కార్యదర్శిగా కల్లూరి రవిచందర్‌లు ఎన్నికయ్యారు. ఈ కమిటీ కాలపరిమితి 5 సంవత్సరాలు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సారయ్య మాట్లాడుతూ తమపై నమ్మకంతో భాధ్యతను అప్పగించినందుకు ఒడ్డెర కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. ఒడ్డెర కులస్తుల హక్కుల 'సాధనకు, వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి గణేష్, శివరాత్రి రమేష్, గంధం రవి, దండుగుల రవి, గంధం మల్లేష్, మిర్యాల గోపి, కల్లూరి కుమార్, గంధం సుదర్శన్, గుర్రం కుమార్, సంపంగి మొగిలి, మిర్యాల కొమురయ్య, ఓర్సు కష్ణ, వెంకన్న, మిర్యాల మొగిలి, బొంత శివ, కొమురయ్య, శివరాత్రి రాజయ్య గంధం సంతోష్, గంధం విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వడ్డెర సంఘం ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ వడ్డెర యువజన చారిటబుల్ ట్రస్ట్ భూపాలపల్లి జిల్లా చల్లా కుమార స్వామి, లేబర్ ప్రెసిడెంట్ గా తమ్మిశెట్టి శ్యాం కుమార్ లను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్టుగా ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి అలుమల్లు తెలిపారు.తమ ఎన్నికకు సహకరించివారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మహిళ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నతూండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళ నూతన కమిటీ వేసినట్లుగా తెలిపారు.అధ్యక్షురాలుగా శీలం మమత, ఉపాధ్యక్షురాలుగా బందెల విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కున పోషక్క, కోశాధికారిగా కోట సమ్మక్క, సంయుక్త కార్యదర్శిగా గుంటి పోషక్క, ప్రచార కార్యదర్శిగా పులిగంటి సౌజన్య, గౌరవ అధ్యక్షురాలుగా జాంగ మళ్ళక్క తోపాటు ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, ఉపసర్పంచ్ సురేష్ గౌడ్,మిర్యాల నరేశ్ రావు, మల్లయ్య పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన పూసల శ్రీనివాస్ 22,500 సీఎం రిలీఫ్ అండ్ చెక్కును మంథని ఎమ్మెల్యే దుద్దుల శ్రీధర్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సమ్మయ్య, సర్పంచ్ జంగిలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



హేమాచలంలో అధికారుల పూజలు

నవతెలంగాణ-మంగపేట

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనసింహస్వామి ఆలయంలో ఆదివారం భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఏటూరునాగరం ఏఎస్పీ సంకీర్త్ పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ఆలయానికి చేరుకున్న అధికారులకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి గర్భాలయంలోని స్వామికి వారి కుటుంబ సభ్యుల పేరుతో అర్చన, అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందచేసి శేషవస్త్రాలతో సన్మానించారు. కార్యక్రమంలో అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, పవన్ కుమారాచార్యులు, వెంకటనారయణశర్మ, ఎస్సై తాహెర్ బాబా, ఆలయ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

అయిలయ్య సాంస్కృతి కేంద్రానికి నిధులు ఇవ్వండి

ఎమ్మెల్యేను కోరిన గౌడ సంక్షేమ సంఘం



నవతెలంగాణ-మహబూబాబాద్


కేసముద్రం మండలం ఇనుగుర్తికి చెందిన గౌడ సంక్షేమ సంఘం నాయకులు దివంగత గండు ఐలయ్య స్మృతి వనం ఏర్పాటుకు నిధులు ఇవ్వాలని కేసముద్రం కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌ను కోరారు. ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. మానుకోట నియోజకవర్గంలో మార్పు కోసం పోరాడిన బీసీ నేత ఐలయ్య స్మృతివనం కేంద్రానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





108లో ప్రసవం - మగబిడ్డకు జన్మ



నవతెలంగాణ-కేసముద్ర రూరల్

ఇనుగుర్తి మండలంకు చెందిన ఉమ మహిళకు పురిటి నొప్పులు రాగా కుటుంబ సభ్యులు 108కి సమాచారం ఇచ్చారు. నెల్లికుదురు సిబ్బంది వేంటనే ప్రాథమిక పరీక్షలు చేసి కడుపులో ఉన్న బిడ్డ పేగు మెడకు చుట్టుకొని ఉన్నట్లుగా నిర్ధారణ చేసుకున్నారు. ఆసుపత్రికి తరలింపు క్రమంలో పురిటి నొప్పులు తీవ్రంగా రావడంతో 108 సిబ్బంది మల్లేశం చరవాణి ద్వారా డాక్టర్ సలహా మేరకు అంబులెన్స్‌లో సాధారణ ప్రసవం చేశారు. ఈ ప్రసవం హాస్పిటల్‌లోనే చాలా కష్టంగా ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన ఇద్దరి ప్రాణాలకు ముప్పు వచ్చేది. ఈ కాన్పులో తల్లి, మగ బిడ్డ క్షేమంగా ఉన్నారు. ఉమ బంధువులు 108 సిబ్బంది మల్లేశం, ప్రసాద్‌లను అభినందించారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని సింగారం గ్రామ పంచాయితీలో ఆదివారం రోడ్ల నిర్మాణ పనులకు వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్, సర్పంచ్ బానోత్ కోటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజల రాకపోకలు సౌకర్యార్థం సీసీ రోడ్లు మంజూరు చేస్తున్నారని, అందులో భాగంగా సింగారం గ్రామ పంచాయితీకి డిఎంఎఫ్‌టి నిధుల నుండి 20 లక్షలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ రజిత, ఎంపీటీసీ చెరుకుపల్లి ఉపేంద్ర, జిల్లా ఆత్మ కమిటి సభ్యులు బానోత్ తుల్య, గ్రామశాఖ అధ్యక్షులు గంగావత్ సురేష్, వార్డు సభ్యులు మంగమ్మ బాబు, చంద్రు, పీసా కార్యదర్శి బానోత్ మహేష్, చెరుకుపల్లి రవి, చెరుకుపల్లి గోపి, భూక్య రవి, బాదావత్ లాల్య, బిచ్య, యూత్ సభ్యులు మంజు నాయక్, హరీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షిద్దాం

సీపీఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు



నవతెలంగాణ-నెక్కొండ

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగు సీపీఐ, సీపీఎం సంయుక్త సమావేశానికి నెక్కొండ మండల కేంద్రం నుండి సీపీఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు హైదరాబాదుకు బయలుదేరారు. అనంతరం కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ ఈ సమావేశానికి సీపీఐ, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శులు డి.రాజా, సీతారాం ఏచూరి రాష్ట్ర కార్యదర్శిలు కూనమనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రంలతోపాటు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ దేశంలో కుల మత వర్గ విభేదాలతో పాలిస్తున్న బిజెపిఅంతమొందించేందుకు భవిష్యత్తులో బిజెపి యేతర శక్తుల్ని కూడగట్టి రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా ఉద్యమ రాజకీయ పంథా తీసుకోవాలని సంయుక్త సమావేశంలో భవిష్యత్ కార్యాచరణం రూపొందించేం దుకు ద్రోహదపడుతుందని సీపీఐ నెక్కొండ మండల కార్యదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మైదం యాకయ్య, పర్వతం ఎల్లస్వామి, మూడుసు స్వామి, సింగిడాల వెంకన్న, సింగం వెంకటలక్ష్మి, జమన్ల భూలక్ష్మి, నీరటి రజిత, సావిత్ర, ఎండి మీరా, చెక్క సరిత తదితరులు పాల్గొన్నారు.


క్రీస్తు స్మరణలో మానవాళి



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని చెన్నారావుపేట, తిమ్మరాయని పహాడ్, నెంబర్ వన్ కాలనీ జల్లి, క్రీస్తునగర్, సూర్యాపేట తండా, గురిజాల గ్రామాలలోని చర్చిలలో ఆదివారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. భక్తులనుద్దేశించి రెవ ఇ సహోదర్, పాస్టర్ సురేష్‌లు ఈస్టర్ సందేశం అందించారు. ప్రపంచంలో మరణించి సజీవంగా తిరిగి లేచిన లోక రక్షకుడు క్రీస్తు అన్నారు. ప్రపంచంలో శాంతి సమాధానం నెలకొనాలని ప్రార్థించారు. ఈస్టర్‌కు గుర్తుగా భక్తులకు కోడిగుడ్లు, అరటి పండ్లు, ఖర్జూర పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీల మైతి అధ్యక్షురాలు ఇ.స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల అశోక్ గౌడ్, పాస్టేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బండారి బిక్షపతి గౌడ్, మిషన్ అండ్ ఇవాంజిలిజం సెక్రటరీ గట్ల రవీందర్, యూత్ సెక్రెటరీ గట్ల హనోక్, ట్రెజరర్ శంకేశి రంజిత్, స్త్రీల మైత్రి సెక్రెటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిని, పెద్దలు ఎం సాంబయ్య, కన్నం భాస్కర్, కందిక సునీల్, పెంతల శ్రీనివాస్, నవీన్, ఏలీయా, స్వామి, అభిలాష్, గౌతం, చంటి జన్ను రవి, సింగారపు అశోక్, బద్రు, జయరాం, నాగు, శ్రీను, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపనేని



నవతెలంగాణ-మట్టెవాడ

యేసుక్రీస్తు మరణాన్ని జయించి మళ్ళీ జన్మించిన ఈ రోజు పండుగ రోజని క్రిస్టియన్ సోదరులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని వరంగల్‌లోని పుప్పాల గుట్ట ప్రాంతంలో జరిగిన ఈస్టర్ పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే క్రిస్టియన్ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం మొత్తంలో క్రీస్తు పూర్వం క్రీస్తు తర్వాత అనే యెసు నామస్మరణతో సాగుతుందని యేసయ్య యొక్క ధర్మం ప్రజల మంచి చేయాలని,అందరిని కాపాడాలనే చెప్తుందనీ, ఈ లోకంలో ప్రజలు చేసిన పాపలన్నీ తొలగి మంచి జీవితాలు ప్రసాదించాలని అన్నారు. యేసు ప్రభు మరణాన్ని జయించి ప్రజల కోసం మళ్ళీ జన్మించినట్టు రాజకీయ నాయకులు కూడా ప్రజల కోసం అంతే త్యాగం చేస్తేనే ప్రజలను ఉన్నత స్థాయికి తీసుకొని పొగలమన్నారు.ఓట్లు ఉన్నప్పుడు ప్రజలపై ప్రేమ చూపిస్తారు కొందరు ఆపద ఉన్నప్పుడు మనల్ని పట్టించుకున్న వారు లేరు ప్రజలకోసం నిఖార్సుగా నిలబడే వాడు మాత్రమే ప్రజలకు ఏమైనా చేయగలడని ఎమ్మెల్యే అన్నారు.ఇతర రాష్ట్రాల్లోని కొన్ని చోట్ల ప్రజలు ఊచకోతకు గురవుతున్నారని అందుకే మనల్ని మనం రక్షించుకోవాలని, ఆ యేసయ్య ఆశీర్వాదంతో మరింత ధృఢ సంకల్పంతో ఎదగాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, డివిజన్ ముఖ్య నాయకులు, క్రిస్టియన్ పెద్దలు హాజరయ్యారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని అయోధ్యనగర్ గ్రామపంచాయతీ కోఆప్షన్ నెంబర్ గుగులోతు భద్రు గత శనివారం ఉదయం గుండెపోటుతో మరణించిన విషయము విధితమే. స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతని కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి వారిని ఓదార్చి పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఎమ్మెల్యే వెంట ఓడిసిఎంఎస్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, వైస్ ఎంపీపీ రామసహాయం, ఉమారాణి, ఉపేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ జరుపల అశోక్, ఉప సర్పంచ్ కూసలింగమూర్తి, గోనె రాజు, లింగారెడ్డి, తావుర్య, రాజు తదితరులు ఉన్నారు.

రవి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని గత ఏడాది హత్యగావించబడిన 8వ వార్డు కౌన్సిలర్ బానోత్ రవి కుటుంబానికి ఎమ్మెల్యే భాను శంకర్ నాయక్ 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, చిట్యాల జనార్దన్, శంకర్ మెస్త్రి, , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'ఉత్తర' యుద్ధంతో కేంద్రంపై నిరసన







నవతెలంగాణ-ఖానాపురం

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎత్తిచూపుతూ ఉత్తర యుద్ధం కార్యక్రమంలో భాగంగా తపాలా కార్డుల ద్వారా గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గిరి రాజ్ సింగ్‌కి సందేశాన్ని తపాలలో పోస్ట్ చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తర యుద్ధ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామంలో అమలు చేశామని, ఉత్తర యుద్ధ కార్యక్రమానికి రైతులు, ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో తరలి రావడం కెసిఆర్ లక్ష్యసాధనకు పునాది అని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును వెంటనే మార్చుకోవాలని, లేని పక్షంలో రానున్న రోజులలో రాష్ట్ర ప్రజలు కేంద్రంలో పెత్తనం చెలాయిస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ చైర్మన్ కుంచారపు వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మీ వెంకట్ నర్సయ్య, స్థానిక సర్పంచ్ భూసరమ అశోక్, క్లస్టర్ ఇంచార్జ్ తక్కలపల్లి బాబురావు, షేక్ మస్తాన్, జాటోత్ సదర్‌లాల్, మాచర్ల కొమ్మాలు, సొసైటీ డైరెక్టర్ సొంటి లక్ష్మణ్, ఉప సర్పంచ్ సామెల్, రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బంధారపు శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు,గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి : ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని భాంజీపేట గ్రామంలోని పోస్టాఫీస్ వద్ద పోస్టల్‌కార్డు ద్వారా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి సందేశాన్ని పంపారు. ఈ ఉత్తర యుద్ధం నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ యేడాది బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి రూ.30 వేల కోట్ల కేటాయింపులు కుదేంచేసిందన్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంత కూలీలకు పనిదినాలు లేకుండా పోయాయని తిరిగి కూలీల వలసలు మొదలైయ్యాయన్నారు. దొరికిన అరొకర పనికి కొత్త సాంకేతిక పద్ధతితో కొర్రీలు పెట్టి దినసరి వేతనాలు చెల్లించడం లేదని తెలిపారు. క్షేత స్థాయి పని ప్రదేశం వద్ద తరుచూ సాంకేతిక సమస్యలు ఎదురైతున్నాయని దీనివల్ల పనిదినాలు రికార్డు కావడం లేదన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని సక్రమైన పద్ధతిలో అమలు చేయకుండా కేంద్రం నిర్వీర్యం చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల కూలీలు, రైతుల బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూలీలకు శాశ్వతంగా పనిదినాలు కల్పించడం తోపాటు రైతులకు పంటలపై పెట్టుబడి భారం తగ్గించడానికి ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడమే మార్గమని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపితే ఇప్పటి వరకు స్పందించలేదన్నారు. నల్ల చట్టాలు వెనక్కి తీసుకొంటున్నట్లు ప్రకటించేసి దొడ్డి దారిన అమలు చేస్తూ రైతులను రోడ్డున పడేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు చేయడానికి అనేక ఆంక్షలు విధించి ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. వ్యవసాయం పట్ల రైతుల్లో నమ్మకం లేకుండా చేసి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు ప్రధాని మెడీ కంకణం కట్టుకున్నాడని విమర్శించారు. ఇప్పటికే దేశసంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీలకు దోచిపెడుతూ మోడీ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాడని తెలిపారు. ఇక వ్యవసాయాన్ని అప్పనంగా అప్పగించి రైతుల ఉసురుపోసుకునే చర్యలకు పాల్పడుతన్నాడని దుయ్యపట్టారు. ఇలాంటి పరిస్థితిలో కూలీలు, రైతులు ఏకమై కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై తిరగబడాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు తొలత కేంద్రానికి ఉత్తర యుద్ధం కార్యక్రమం ద్వారా పని దినాలు, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్‌ను విస్తృతంగా తెలియజెప్పాలని కోరారు. ఇప్పటికైనా కేంద్రం ఉత్తర యుద్ధం ద్వారా కండ్లు తెరువాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కలమ్మ, జెడ్పీటీసీ కోమండ్ల జయమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొడారి రవి, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఉత్తర యుద్ధం

నవతెలంగాణ-నల్లబెల్లి

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని ఆదివారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఉత్తరాల ద్వారా నిరసన కార్యక్రమాన్ని తెలియజేయడం జరిగింది. మండలంలోని నారక్కపేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రికి పోస్టల్ కార్డు ద్వారా సందేశాన్ని పంపించి నిరసన వ్యక్తం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకానికి ఇటీవల బడ్జెట్లో 50 శాతం మాత్రమే నిధులను కేటాయించడంతోపాటు పని దినాలను తగ్గించడం సాంకేతిక పద్ధతిని జోడించి అనవసరమైన కొర్రీలతో ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా కొత్త పద్ధతులను అవలంభించే విధంగా నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం తీసుకున్నదని వీటిని ప్రజలంతా వ్యతిరేకించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వక్కల మల్లక్క, ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ మురళీధర్, క్లస్టర్ బాధ్యులు శివాజీ, ఎంపీటీసీ, వార్డు సభ్యులు మండల నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని నాంచారి మడూర్ శివారు బడి తండా గ్రామంలో భూక్య స్వామి, క్రాంతి భార్యాభర్తలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలకు పార్టీ సభ్యత్వం ఉండడంతో వారికి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు ఇద్దరికీ నాలుగు లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సీతారాములతో కలిసి అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలను పార్టీ ఎల్లవేళలా కాపాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లకావత్ శోభన యాకోబు నాయక్,ఎంపీటీసీ కుంభం సుకన్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉదావత్ యాకూబ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, గ్రామ ఇన్చార్జి పులివెంకన్న,అంకుష్, నాయకులు బానోతు రాము, శీను, అశోక్, సందీప్ ,వినోద్ ,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

బంధాల విలువ తెలిపిన 'బలగం' : ఎస్సై గండ్రాతి సతీష్





నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అచ్చ తెలంగాణ యాసలో బంధాల విలువ తెలిపేలా బలగం సినిమా ఉందని స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు.శనివారం రాత్రి మండలంలోని మాటేడు, కంటాయపాలెం, గుర్తూరు గ్రామాల్లో ఆరు బయట తెరపై 'బలగం' సినిమాను ప్రదర్శించారు. మాటేడు గ్రామంలో బలగం సినిమా ప్రదర్శనను ఎస్సై సతీష్ ప్రారంభించి మాట్లాడారు.ఆయా గ్రామాల్లో ఇండ్లకు తాళాలు వేసి ఊరి నడిబొడ్డున ప్రదర్శించిన సినిమాకు తరలివచ్చిన అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ కొన్నేళ్ల క్రితం గ్రామాల్లో తెరలపై సినిమా ప్రదర్శనలకు గ్రామస్తులు తరలివచ్చి సినిమా ఆసాంతం వీక్షించి ఆ అనుభూతులను తోటి గ్రామస్తులతో కలబోసుకునే వారని గుర్తు చేశారు. సినిమాల్ని ప్రొజెక్టర్ల ద్వారా ఊరి కూడళ్లలో బహిరంగంగా ప్రదర్శించడం ముప్పై ఏళ్ల కిందటి ముచ్చటని, బ్లాక్ అండ్ వైట్ జమానాలో ఎన్టీఆర్, ఏఎన్నార్ నటించిన పౌరాణిక, కుటుంబ కథా చిత్రాలను పండుగలు, ఉత్సవాల సమయాల్లో గుడి ప్రాంగణాల్లో ఇలా తెర కట్టి ప్రదర్శించేవారని గుర్తు చేశారు. కొన్నేళ్ల తర్వాత 'బలగం' సినిమాతో అందరూ ఊరి కూడళ్లలో ఒక్కచోట చేరి చిత్రాన్ని చూసే అవకాశం దక్కిందన్నారు. గ్రామాల్లో ఈ సినిమా చూసి అనుబంధాలు తలుచుకొని మహిళలు, వృద్ధులు కండ్లు ఒత్తుకుంటూ కనిపిస్తున్నారని, చెదిరిపోయిన తమ బలగాన్ని గుర్తుచేసుకొని గుండె బరువుతో ఇండ్లకు వెళ్తున్నారన్నారు.కుటుంబ విలువలను తెలియజేస్తూనే తెలంగాణ సంస్కృతి మూలాలు, ఆచార వ్యవహారాల్ని సహజంగా తెరపైకి తీసుకొచ్చిన బలగం వంటి చిత్రాలు మరిన్ని రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాటేడు, కంటాయపాలెం, గుర్తూరు గ్రామ సర్పంచులు వల్లపు శోభా యాకయ్య, శ్రీపాల్ రెడ్డి, మోత్కూరి రవీంద్రా చారి, మాటేడు ఉప సర్పంచ్ పినాకపాణి, ఎంపీటీసీలు పల్లె దేవమ్మ, మేరుగు మాధవి రమేష్, దీకొండ కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన సర్పంచ్ చిట్ల

నవతెలంగాణ-లింగాలఘనపురం

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల్లో 13 జాతీయ అవార్డులు తెలంగాణ రాష్ట్రం సాధించగా, అందులో 9కి 8 విభాగాలలో తెలంగాణ గ్రామాలు ఉత్తమ ప్రతిభను కనబరిచాయి. సమృద్ధిగా మంచినీటి వసతి కలిగిన గ్రామంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాన్ని, జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామం దేశంలో నెంబర్ వన్‌గా నిలిచింది. దీంతో ఆ గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూప రాణి భూపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యుడు కొమ్ము రాజుల నర్సింహులు ఎర్రబెల్లి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సురుగు సుధాకర్ గౌడ్‌లతో కలిసి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిశారు. పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం వడ్డే కొత్తపల్లి తోటలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఉండగా వచ్చి ప్రత్యేకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. మంచి ప్రతిభను కనబరచి రాష్ట్రానికి, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చారని చెప్పారు. అవార్డులు వచ్చిన గ్రామాలకు ప్రోత్సాహకంగా నిధులు ప్రత్యేకంగా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి తెలిపారు.



సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లికి కృతజ్ఞతలు...

సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల సహకారం, ఆశీస్సులతో తాము, గ్రామాన్ని అద్భుతంగా తీర్చిదిద్దామని నెల్లుట్ల గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూప రాణి భూపాల్ రెడ్డి తెలిపారు. తమకు అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 17న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న తర్వాత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని, సీఎం కేసీఆర్‌ని కలుస్తామని ఆమె వివరించారు.

ముదిరాజుల అభ్యున్నతి కోసం నా శాయశక్తులా కృషి చేస్తా

చిలువేరు ఉప్పలయ్య ముదిరాజ్ మత్స్యశాఖ చైర్మన్



నవతెలంగాణ-తరిగొప్పుల

ముదిరాజుల అభ్యున్నతి, వారికి చేరవాలిసిన ప్రభుత్వ ఫలాల కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని చిలువేరు ఉప్పలయ్య ముదిరాజ్ తరిగొప్పుల మండల మత్స్య శాఖ చైర్మన్ అన్నారు. ఆదివారం మత్స్య శాఖ భవనంలో అర్హత గల ముదిరాజ్‌లకు ప్రభుత్వం నుండి వచ్చిన ముదిరాజ్ సభ్యత్వం కార్డ్స్, ఇన్సూరెన్స్ కార్డ్స్‌లను ముదిరాజ్ సోదరులకు అందించారు.2021లో మంజూరైన కార్డ్‌లను గత పాలకవర్గం వద్ద ఉంచుకొని తమకు ఇవ్వకుండా కేవలం కార్డ్ పైన తన సంతకం ఉండరాధనే దురుద్దేశంతో ఇన్ని రోజులు కార్డ్స్ చేతికి ఇవ్వకుండా మభ్యపెడుతూ కార్డ్‌కి కావాల్సిన వ్యయం 70 రూపాయలు కాగా ఒక్కక్కరి నుండి 2,200 వసూలు చేసి కార్డ్స్ ఇవ్వకుండా జాప్యం చేయడంతో ముదిరాజ్ యువకులు తరుచూ గొడవకు దిగడంతో కార్డ్స్ అప్పగించగా అధికారుల సంతకం చేయించి పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం సైతం నా హయాంలో నేను సొసైటీ చెర్మెన్‌గా ఉండగా జరగనివ్వొద్దని కొంతమంది కుల రాజకీయాలు చేస్తున్నారని, వారందరికీ నేను ఒక్కటే చెప్పదల్చుకున్న కార్డ్స్ విషయంలో మీరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్ని నా ముదిరాజు బంధువుల అండదండతో కార్డ్స్ వితరణ ఎలా జరిగిందో త్వరలోనే అందరం ఏకతాటిపై నిలిచి గుడి నిర్మాణం చేపట్టి, అంగరంగ వైభవంగా కుల దైవమైన పెద్దమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి దండబోయిన రాములు, సొసైటీ వైస్ చెర్మెన్ సుంకరి రవి, బాషబోయిన బాలరాజు, కలకుంట్ల పెద్ద రాజు, కలకుంట్ల సాంబరాజు, సుంకరి కనుకరాజు, తుపాకుల సాంబరాజు, సుంకరి వెంకటేష్ దిండిగల శ్రీకాంత్, పుప్పాల సధి,డైరెక్టర్ పుప్పాల ఐలయ్య, మాదరబోయిన మహేందర్, పరుశరములు, సుధాకర్, శ్రీకాంత్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



తుంగబంధం కాలువ మరమ్మత్తులు..

నవతెలంగాణ-ఖానాపురం

తుంగబంధం కాల్వ ద్వారా చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక పొలాలు నెర్రబారి పోతున్నాయని నీరు అందకపాయే... పొలం ఎండుతుండే... అనే కథనం 'నవతెలంగాణ'లో ప్రచురణైన కథనానికి స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్పందించి తుంగబంధం కాలువను త్వరితగతిన మరమ్మత్తులు చేసి చివరి ఆయకట్టు రైతులకు నీరు అందచాలని ఆదేశాలతో స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో ఆదివారం కాలువలో పేరుకుపోయిన నాచు, గుర్రపు డెక్కలు, తుంగ వంటి వాటిని రెండు ట్రాక్టర్ల సహాయంతో తొలగించినట్లు వారు తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని చివరి ఆయకట్టు వరకు నీరు అందుతుందని వారు హామీ ఇచ్చారు. అహర్నిశలు కాలువ ద్వారా నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తూ రైతుల పొలాలకు నీరు అందిస్తూ రైతులకు సహకరిస్తున్న ఎంపీపీకి, స్థానిక ఎమ్మెల్యేకి బాధిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూసరమా అశోక్, ఖానాపురం ఉపసర్పంచ్ మేడిద కుమారస్వామి, ఖానాపురం మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి బస్తా బరువు 49కిలోలకు మించకూడదు

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-కాశిబుగ్గ

నేటి (సోమవారం) నుండి మార్కెట్‌కు రైతులు అమ్మకానికి తీసుకువచ్చే మిర్చి బస్తా బరువు 49 కిలోలకు మించకూడదని వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దిడ్డి భాగ్యలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మర్చి 11న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, మార్కెటింగ్ శాఖ అధికారులతో జరిగిన సంయుక్త సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం మిర్చి ప్రమాణాలు దెబ్బతినకుండా ఉండేందుకు తీసుకున్న నిర్ణయం ప్రకారం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారు ఇచ్చిన లేఖ ఆధారంగా నేటి నుండి మిర్చి బస్తా బరువు 49కిలోల లోపు ఉన్న వాటిని మాత్రమే కొనుగోలుచేస్తారని, అంతకుమించి బరువు ఉన్నట్లయితే ఖరీదుదారులు కొనుగోలు చేయరని తెలిపారు. కాబట్టి రైతు సోదరులు 49కిలోల కంటే ఎక్కువ బరువు ఉన్న బస్తాలను తీసుకువచ్చి ఇబ్బందులకు గురి కావద్దని కోరారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-గార్ల

మండలంలోని మద్దివంచ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం నరేష్ అనారోగ్యంతో బాధపడుతూ మానుకోట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అంగోత్ బిందులు ఆదివారం నరేష్‌ను పరామర్శించారు. నరేష్ ఆరోగ్య పరిస్థితి పై ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.అనంతరం మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ సర్వేయర్ బానోత్ కిషన్ లాల్ ఇటీవల మరణించగా దశదిన కర్మలకు హజరై నివాళులు అర్పించారు.కిషన్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ, సర్పంచ్ జి.కుంతీ, ఎంపిటీసిల ఫోరం మండల అధ్యక్షుడు శీలంశెట్టి రమేష్, నాయకులు ఖదీర్,జి.హరి కిషన్, ఉమేష్, లచ్చు పాల్గొన్నారు.

భూ వివాదంపై మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు వినతి



నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని తరీకుల మండలం సోలిపురం గ్రామంలో తలెత్తిన భూ వివాదంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ తాళ్లపల్లి పోచయ్య గౌడ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో ఒక ప్రైవేటు కార్యక్రమంలో మంత్రిని కలిశారు. సోలిపురం గ్రామంలోని 56వ సర్వే నెంబర్లు తమ కొనుగోలు చేసిన భూమిపై ఆ గ్రామ కురుమలు తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే గౌడ సంఘం రాష్ట్ర నాయకులను కలిశారు. ఈ కార్యక్రమంలో పోచయ్య వెంట కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి, జిల్లా కార్యదర్శి భాల్నె వెంకటమల్లయ్య, జనగామ మండల మాజీ ఎంపీపీ బైరగోని యాదగిరి గౌడ్,నాయకులు జొన్నగొని సుదర్శన్ గౌడ్, వంగ భీమయ్య గౌడ్, వంగ రామరాజు గౌడ్, నాగపురి మల్లేశం గౌడ్, నాగపురి వీరస్వామి గౌడ్, బొమ్మెన మహేందర్ గౌడ్, వంగ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


దళితరత్న అవార్డు గ్రహీతకు బీఆర్ఎస్ నాయకుల సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ అంబేద్కర్ గొప్పతనాన్ని పదిమందికి తెలియజేస్తున్న మండలం లోని కల్లేడ గ్రామ మాజీ సర్పంచ్,రైతు బంధు సమన్వయ కమిటీ మండల కో ఆర్డినేటర్,దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్‌ను ఆదివారం మండలంలోని బూరుగుమళ్ళ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు కలిసి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో దళిత రత్న అవార్డు పొందిన పర్వతగిరి మండల రైతుబంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడానికి కృషి చేస్తున్న క్రమంలో అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అనంతరం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ రతన్ రావు,నాయకులు పంతులు నాయక్, దుర్గారావు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాపాక రాజశేఖర్, యువజన సంఘం సీనియర్ నాయకులు రాపాక శ్రీనివాస్, సిరిపురపు కుమారస్వామి, రాపాక వెంకన్న, రాపాక అనిల్, బొట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లేయులను ఎదురించి పోరాడిన గోండు వీరుడు



నవతెలంగాణ-కొత్తగూడ

ఆంగ్లేయులను ఎదురించి పోరాడిన గోండు వీరుడు రాంజీ గోండ్ అని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అన్నారు. రాంజీ గోండ్ 163వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర సంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం,నాయకులు సువర్ణపాక పాపారావు, తొలేం దాసు, రామారావు, ఆగబోయిన చిన్న రవి, మునేష్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతాల శివాలయం గుడికి ఫ్రిజ్ వితరణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం గుడికి మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన కోదాటి కిషోర్ రావు, పావని దంపతులు ఆదివారం సుమారు 35,000 రూపాయల విలువ గల 100 లీటర్ల వాటర్ ఫ్రిజ్‌ను బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎక్సైజ్ శాఖలో11న వాహనాల వేలం


నవతెలంగాణ-గూడూరు

ఈనెల 11వ తేదీన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ బిక్షపతి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం కొనసాగుతుందని తెలిపారు. ఈ వాహనాలు వివిధ కేసులలో అనగా నల్లబెల్లం, నాటుసారాయి రవాణా కేసులలో పట్టుబడినటువంటి ఒక అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్, ఒక కారు, 2 తవేరాలు, 2 ఆటోలు, మిగతా ద్విచక్ర వాహనాలకు వేలం వెయ్యనున్నట్లు తెలిపారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌స్టేషన్ గూడూరు, పోలీస్‌స్టేషన్ గూడూరు, పోలీస్‌స్టేషన్ కొత్తగూడ నందు ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనాలని తెలిపారు. గూడూరు మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ వేలం పాట సీఐ తెలిపారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ, మహబూబాబాద్, వరంగల్
సోమవారం 10.04.2023





మే 7న జయదుర్గ దేవాలయ వార్షికోత్సవం : వంగాల మల్లారెడ్డి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

స్థానిక వడ్లకొండ రోడ్డులోని ఇరిగేషన్ క్వార్టర్స్ సమీపంలోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ దేవాలయ 9వ వార్షికోత్సవాన్ని వచ్చే నెల 7న నిర్వహించేందుకు ఆలయ కమిటీ తీర్మానించింది. ఆదివారం దుర్గమ్మ కమిటీ అధ్యక్షులు వంగాల మల్లారెడ్డి అధ్యక్షతన ఆలయ ప్రాంగణంలో సమావేశమైన కమిటీ సభ్యులు ఈ మేరకు తీర్మానించారు. 6వ తేదీ శనివారం ఉదయం 6,30నిలకు పూజ, హారతితో ప్రారంభమవుతుందని, సాయంత్రం బోనాల సమర్పన ఉంటుందని, మరునాడు 7న దుర్గమ్మ పండుగ ఉంటుందని ఆలయ అధ్యక్షులు మల్లారెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల సతీష్, దూసరి లక్ష్మయ్య, శివరాజ్ యాదవ్, కోశాధికారి రంగ నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ఇట్టబోయిన కుమార్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పట్ల మోడీ మొసలి కన్నీరు : పీసీసీ సభ్యులు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

అభివృద్ధి మాటున ఈ ప్రాంతంలో ఉన్న జాతీయ వనరులపై కన్ను వేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని పిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ లకావత్ లక్ష్మీ నారాయణ నాయక్ అన్నారు.ఆదివారం ఆయన నవతెలంగాణ విలేకరితో మాట్లాడుతూ ప్రధాన మంత్రి జాతీయ వనరులను దోపిడీ చేస్తూ తన మిత్రులకు దోచి పెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. అదాని+ప్రధాని మోధానిగా నరేంద్ర మోడీని కొంత మంది వ్యాఖ్యానిస్తున్నారని చెప్పారు. రెండు రోజుల క్రితం రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి చేసిన అభివృద్ధి తక్కువ అని, తెలంగాణ వనరులను ఎలా కొల్లగొట్టాలో అనే వ్యూహరచనలో భాగంగా పర్యటించినట్లుగా ఉందన్నారు. భవిష్యత్తులో నరేంద్ర మోడీ అధికారంలో కొనసాగితే రైల్వేలను కూడా తన మిత్రులైన అదాని లాంటి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. తమ పాలనలో దేశం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాన మంత్రితో పాటు ఆ పార్టీ నేతలంతా ప్రచారం చేసుకుంటున్న దాంట్లో కొంచెం కూడా నిజం లేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటున్నది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే ఆయా వర్గాలకు లబ్ది చేకూర్చేలా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా జిల్లాలో, రాష్ట్రంలో, దేశంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. నాయకులందరూ సమన్వయంతో పని చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమి కాదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోనినెల్లుట్ల గ్రామంలో ఎస్సీ కాలనీకి సంబంధించిన పోచమ్మ గుడి నిర్మాణానికి కోసం కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి ఆదివారం విరాళాలు అందజేశారు. గుడిముఖ ద్వారంగేటు, గుడి లోపల బయట టైల్స్, గుడి తలుపులు విరాళంగా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల నరసయ్య, బర్ల కుమార్, కేమిడీ బిక్షపతి, సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్‌లు కూడా విరాళాలు ఇస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు కొయ్యడ సుమన్ గౌడ్, బొజ్జం లక్ష్మణ్, సీనియర్ నాయకులు కొయ్యడ రామలింగం దామర నాగరాజు నర్సింగ యాదగిరి, కడారి శ్రీనివాస్ బత్తిని విద్యాసాగర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింగ కిరణ్, కుల పెద్దలు బర్ల మైసయ్య, మిడతపల్లి రామచంద్రం, నర్సింగ రాములు, నల్ల యాదయ్య, నల్ల అబ్బ సాయిలు, నర్సింగ పెద్ద యాదయ్య, మిడితపల్లి పరశురాములు, గంపల యాదయ్య, నర్సింగ శంకర్ నర్సింగ రవి, నల్ల రాజు, గంపల పర్శరాములు, నల్ల వెంకటయ్య, శాడ నర్సయ్య ఎడ్ల, ఆంజనేయులు, ఎడ్ల భాస్కర్, ఎడ్ల ఉమేష్, నల్ల రమేష్, నర్సింగ పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-కేసముద్ర రూరల్



53వ ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవసందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూరి పిలుపు మేరకు రాష్ట్ర నాయకులు చరణ్ గౌడ్ ఆదేశాల మేరకు కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు సముద్రాల మహేష్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. ఎన్ఎస్‌యూఐ విద్యార్థి విభాగం విద్యార్థుల సమస్యలపై అహర్నిశలు కృషి చేస్తూ విద్యార్థులు సమస్యలను పరిష్కరిస్తుందని, అలాంటి మా విద్యార్థి నాయకులపైన తెలంగాణ ప్రభుత్వం కేసులు పెట్టి జైలుకి పంపడం సమాన్యాయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్ర విలేజ్ పార్టీ అధ్యక్షుడు మాసడి శ్రీనివాస్,గ్రామ నాయకులు కనుకులా రాంబాబు, పట్ల చందు, దొసపటి అచ్యుత్, ఎస్‌కే.పాషు, ఎస్‌కే.మహమ్మద్, శాగంటి వెంకటేష్, మేకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొత్తగూడ



మండలంలోని ఏదుళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు కొండ్రెడ్డి సంజీవ రెడ్డి పొలం పనులు చేస్తూ తేనెటీగల దాడి నుండి తప్పించుకోబోయి బావిలో పడి మృతి చెందారు. కాగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి ఆధ్వర్యంలో మతుడి కుటుంబానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, సర్పంచ్ సనప శైలజ విజయ్, మాజీ జడ్పీటీసీ కారోజు రమేష్, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముసుకు వెంకన్న, నాయకులు కడుదూరి రమేష్, కంచర్ల జెలందర్, మంద సంపత్, దాసరి రాజు, కడుదూరి కుమార్, కృష్ణ, కర్ణాకర్ పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-చెన్నరావుపేట

మొక్కజొన్న చేనుకు నీళ్ల కట్టపోయి ప్రమాదవశత్తు బావిలో జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని సూర్యపేట తండ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బాదావత్ మైబు(42) తనకున్న ఎకరం 20 గుంటలు వ్యవసాయ భూమిలో ఉదయం ఎనిమిది గంటలకు మొక్కజొన్న చేనుకు నీళ్లు కట్టి బావిలోని నీళ్లు అయిపోవడంతో తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో పండ్లపుల్ల కోసం వేప చెట్టు దగ్గరికి పోగా ప్రమాదవశాత్తు జారిపడి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



నవతెలంగాణ-మరిపెడ

ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి సూచిక బోర్డును ఢీకొట్టి మామ అల్లుడు మృతి చెందారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్‌పురం గ్రామ శివారులోని పల్లె ప్రకృతి వనం వద్ద జాతీయ రహదారి 365పై ఆదివారం జరిగింది. మరిపెడ ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా తిరమలాయపాలెం మండలం ఆనకుంట తండాకు చెందన రమేష్(50), తన కుమార్తె భర్త నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన పవన్(30) ఇద్దరు కలిసి మరిపెడ మండంలో దుస్తులు కొనటాని బైక్‌పై వచ్చారు. అనంతరం ఆనంకుంట తండాకు తిరిగి వెళ్లే క్రమంలో బురహాన్‌పురం శివారులో బైక్ అదుపుతప్పి జాతీయ రహదారికి ఏర్పాటు చేసిన సైన్ బోర్డును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మామ అల్లుడు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పవన్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

బాధిత కుటుంబానికి సురేష్ పరామర్శ



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని రామచంద్ర తండాకు చెందిన జాటోత్ రంగమ్మ (90) వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, రంగమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆయన వెంట అనపురం శ్రీను, పన్నీరు వేణు, దాసరి శ్రీనివాస్, జాటోత్ వెంకన్న, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, అన్నపురం వినోద్, సంతోష్, దేవేందర్ ఉన్నారు.

రాష్ట్రంలో కుటుంబపాలన కాదు.. సమర్ధ పాలన







నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణాలో కుటుంబ పాలన కాదు... సమర్ధవంతమైన పాలన నడుస్తుందని, నేడు కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తుందని, ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తూ ప్రజా రంజక పాలన అందిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.భార్యా పిల్లలు,వసుదైక కుటుంబం ఉన్న వారికి బంధాలు, బాంధవ్యాలు తెలుస్తాయని, ప్రజలక కష్ట సుఖాలు ఎరిగి వారి కష్టాలను తీరుస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. ఆదివారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రలోని ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్లో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాకా చైర్మెన్ మచ్చ శ్రీనివాస్ ఆత్మీయ అభినందన సభ, జిల్లా ఆర్య వైశ్యుల ఆత్మీయ సమ్మెళనానికి రాష్ట్ర స్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మానుకోట జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత, మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం రంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావులతో కలిసి హాజరైయ్యారు. హాకా చైర్మెన్‌గా నియమితులయ్యాక తొలిసారిగా సొంత మండలానికి వస్తున్న మచ్చ శ్రీనివాస్‌కు ఆర్య వైశ్య జిల్లా సంఘం ఘనంగా స్వాగతం పలికింది. తానంచర్ల నుంచి మరిపెడ వరకు సంప్రదాయ నత్యాలు, కోలాటాలతో సుమారు 2వేల బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అతిరథమహరథుల సమక్షంలో ఆయనను సతీసమేతంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లడుతూ ఆర్యవైశ్యులకు దక్కిన అరుదైన గౌరవమిదని, వ్యవసాయ రంగానికి అనుసంధానమైన ఈ సంస్థను మచ్చ శ్రీనివాస్ సమర్ధవంతంగా నడిపించి సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. చిన్న కుటుంబం నుంచి వచ్చినా తన తెలివితేటలు మేథస్సుతో శ్రీనివాస్ ఈ స్థాయికి ఎదిగారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాకా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పెట్టుబడి నుంచి కొనుగోలు వరకు రైతులకు ఖర్చు లేకుండా భరోసాను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. అన్ని వర్గాల వారికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో సముచిత స్థానం లభిస్తుందని, చాలా కాలం తర్వాత ఆర్యవైశ్యలను గుర్తించి రాష్ట స్థాయి పదవిని ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఇక బీజేపీ తెలంగాణపై వివక్ష చూపుతోందని, అన్ని విధాల అభివృద్ధి చెందుతున్న తెలంగాణను కేసీఆర్‌ను అణచివేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. రైతుల కోసం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తుంటే ఓర్వలేక అక్కసు వెళ్లగక్కుతుందన్నారు. గత ఎన్నికల్లో రైతులకు, నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కిన బీజేపీ ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. మరో మారు ప్రజల ప్రభుత్వమైన బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ అందరి ప్రభుత్వం : మంత్రి సత్యవతి

సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా హాకా ద్వారా రైతులకు ఈ రాష్ట్రానికి మంచి పేరు తెచ్చే విధంగా పని చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ మచ్చ శ్రీనివాస్‌కు సూచించారు. బీఆర్ఎస్ అందరి ప్రభుత్వమని, త్వరలోనే మహబూబాబాద్‌లో ఆర్య వైశ్య భవన్ నిర్మాణం కోసం ఎకరం స్థలాన్ని కేటాయిస్తామని మంత్రి తెలిపారు.

పదవికి వన్నె తేవాలి : ఎంపీ మాలోత్ కవిత

హాకా చైర్మెన్‌గా నియమితులైన మచ్చ శ్రీనివాస్ పదవికి వన్నెతేవాలని, సంస్థను లాభాల బాటలో పయనించేలా కృషి చేయాలని మానుకోట ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఇది ఆర్యవైశ్య బిడ్డ అయినా ఒక్క శ్రీనివాస్ కుమాత్రమే దక్కిన గౌరవం కాదని,యావత్ తెలంగాణ,మానుకోట జిల్లా ఆర్యవైశ్య సంఘానిక దక్కిన గౌరవం అన్నారు.

విధేయతకు పట్టం : ఎమ్మెల్యే రెడ్యానాయక్

మచ్చ శ్రీనివాస్ మృదు స్వభావి అని తన పని తాను చేసుకుంటూ వీలున్నప్పుడు సమాజ సేవా అందిస్తుంటారని, అలాంటి వ్యక్తి విధేయతకు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టం కట్టిందని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డీఎస్ రవి చంద్ర, జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోతు బిందు, బీఆర్ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ ఉప్పల వెంకటేశ్వర్లు, మానుకోట మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, మరిపెడ మండల పార్టీ అధ్యక్షులు రామ సహాయం సత్యనారాయణ రెడ్డి, మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు నాయక్, జడ్పిటిసి తేజావత్ శారద రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్, మరిపెడ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బాలు, కురివి జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పానుగోతు రాంలాల్, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి, ఉప్పల నాగేశ్వరరావు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు నాళ్ళ నరసింహారావు, మరిపెడ మండల అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు, నాయకులు గంధసిరి కృష్ణ, అజ్మీరరెడ్డి, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మెన్ రాంపెల్లి రవి, డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, జిల్లాలోని ఆయా మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, నాయకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ఆయా గ్రామాల ఆర్యవైశ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హాకా చైర్మన్‌కు కేసముద్రం నుండి అపూర్వ స్పందన

కేసముద్రం రూరల్ : కేసముద్ర మండల కేంద్ర నుండి మరిపెడ మండల కేంద్రంకు హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస రావు ప్రమాణ స్వీకారానికి వస్తున్న సందర్భంగా భారీగా 200 బైకుల ర్యాలీలో తోనుపూనురి సాయికృష్ణ ఆధ్వర్యంలో మరిపెడ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఈగ ప్రదీప్, షేక్ సాదిక్ సల్మాన్,నాగరబోయిన సాయి కృష్ణ యాదవ్, కొంతం ప్రవీణ్ కుమార్, గుగులోత్ వినయ్, చందన్, ప్రేమ్ కుమార్,భూక్య నితిన్, భరత్, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు ఘన నివాళులు



నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు అమరుడు కానూరి వెంకటేశ్వరరావు 8వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు రామగిరి భిక్షం మాట్లాడుతూ 1975 ఎమర్జెన్సీ కాలంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యను నిర్మాణం చేశాడని అన్నారు. శ్రీకాకుళ రైతాంగ సాయుధ పోరాటం నుండి గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసి గిరిజన పేద బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సాంస్కృతి, సాంఘిక, సామాజిక,ఆర్థిక, రాజకీయంగా ప్రజలను చైతన్యవంతం చేయడంలో తన తన కలం గలం ద్వారా దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా తన చివరి శ్వాస వరకు క్రియాశీలక పాత్ర పోషించాడని ఆయన అన్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీరీజనిస్ట్‌గా మారిన తర్వాత విప్ల కమ్యూనిస్టు పార్టీ వైపు ఉన్నాడని నర్సంపేట ఏరియాలో పనిచేస్తూ బుధరావుపేట ఏరియాలలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య క్యాంపులు నిర్వహించి కళాకారులను తయారుచేసి కళా ప్రదర్శనలు నిర్వహించి ప్రజల చైతన్య పరచాడన్నారు. జరగబోయే సాంస్కృతిక ఉద్యమంలో కానూరి తాత వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఆయన బాటలో పయనిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, కొదుమూరి వీరభద్రం, వంగూరు వెంకన్న, ఏనుగుల మురళి, మహేష్, శేషు, రెడ్డిమల్ల విశ్వనాథం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని బిఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు.మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమ్మేళనంలో భాగంగా పర్వతగిరి గ్రామంలో మండల సమన్వయ కమిటీ గ్రామ ఇన్చార్జులు,గ్రామ సమన్వయ కమిటీ,అనుబంధ సంఘాలతో 100 ఓట్ల బాధ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో100 ఓట్ల బాధ్యులతో సమస్యల పైన మాట్లాడారు. పర్వతగిరి గ్రామంలో పలు అభివృద్ధి పనులతో పాటు పెండింగులో ఉన్న సమస్యల పైన స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పర్వతగిరి గ్రామాన్ని మరింత అభివృద్ధి జరిగేలా కృషి చేస్తామని చెప్పారు. గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్నారు.ప్రభుత్వ చేస్తున్న సంక్షేమ పథకాలను, స్వచ్ఛందంగా ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ తరగతుల నిర్వహణ వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్న గౌరవ ఎమ్మెల్యే చేస్తున్న కృషిని గడపగడపకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రంగు కుమార్, స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి-సోమేశ్వర రావు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మేరుగు వెంకన్న, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, 100 ఓట్ల బాధ్యులు, అనుబంధ కమిటీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విశ్వబ్రాహ్మణ న్యాయ వేదికలో నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మట్టెవాడ



తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటంలో మహనీయుడు జయశంకర్ ఆలోచన విధానంతోనే తెలంగాణను సాధించుకున్నామని విశ్వబ్రాహ్మణ సామాజిక న్యాయ వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులు కలకోటి శ్రీధర్ అన్నారు. ఆదివారం జరిగిన ఉమ్మడి జిల్లాల విశ్వబ్రాహ్మణ సామాజిక న్యాయ వేదిక అధ్యక్షులు శంగారపు భాస్కర చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకొన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షులుగా కలకోటి శ్రీధర్‌ని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్‌లను భాస్కరాచారి సలహా మేరకు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ ఎన్నిక జరగడానికి సహకరించిన అందరికీ ముందుగా కృతజ్ఞతలు తెలిపిన అనంతరం కలకోటి శ్రీధర్ మాట్లాడారు. అన్ని కులాలకు అన్ని వర్గాలకు సమాన న్యాయం సమాన హక్కులు సాధించుకునేందుకు ఉపయోగకారిగా పని చేస్తుందన్నారు. ఈ న్యాయ వేదికను సకల జనులు స్వాగతించాలని సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటంలో అందరూ పాల్గొని బలోపేతం చేసి జయశంకర్ కోరుకున్న సామాజిక తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేయాలని రాష్ట్రంలోని ప్రతి కులానికి ఫెడరేషన్ ఏర్పాటు చేసి కుల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు చేయాలి ప్రతి ఫెడరేషన్‌కు ఆ కులస్తున్ని మాత్రమే ఫెడరేషన్ చైర్మన్ గా నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని మార్కెట్ బజార్ జ్యోతిరావు పూలె స్టాచ్ వద్దగల బనిశెట్టి రైతు చికెన్ బజార్ నందు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రజల దహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని స్థానిక ఎస్సై కోగిలా తిరుపతి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేను కేసముద్రం వచ్చిన నాటి నుండి చూస్తున్నాను బనిశెట్టి విజయ వెంకటేష్ దంపతులు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నారని, పేద నిరుపేద వితంతు, వికలాంగులకు సహాయపడుతున్నారని, ఎండ తీవ్రతతో ఉన్న ప్రజలకు చల్లని మంచినీరు అందిస్తున్నారన్నారు. పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు గూగులోతు వీరు నాయక్ మాట్లాడుతూ పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నుండి ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. నిర్వాహకులు బనిశెట్టి విజయ వెంకటేష్ మాట్లాడుతూ ఆ దేవుని దయతో ప్రపంచవ్యాప్తంగా నిరుపేదలకు సేవ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుంద ర్, వెంకన్న, తుంపిల్లవెంకన్నపాస్టర్ కుమారస్వామి, శీధర్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.





మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి చెందిన ఎర్రల సుమన్ అకాల మరణం చెందగా తన తోటి పదవ తరగతి మిత్రులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 25వేల రూపాయలను సుమన్ కుమారుని పేరు మీద బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. 2003-04 సంవత్సరంలో నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తోటి స్నేహితుడు ఎర్రల సుమన్ మరణించిన వార్తను తెలుసుకొని వారి కుటుంబానికి ఈ ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మంద రాజు, మేకల మోహన్, గంగిశెట్టి నాగేందర్ ను పదవ తరగతి మిత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి వేణు, సామల వీరన్న, కడియాల సురేష్, బోట్ల పవన్, సురేందర్, రాజు, ప్రసాద్ ఇతర పదవ తరగతి మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసులు అందజేసిన వీఏవోలు

నవతెలంగాణ-గూడూరు



సమస్యలను పరిష్కరించాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు విఏఓలు సమ్మె నోటీసులు అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐకెపిలో విధులు నిర్వహిస్తున్న విఏఓలు తమ సమస్యలను పరిష్కరించాలని విడుదలవారీగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో క్షేత్రస్థాయిలో సమ్మె చేయాలని రాష్ట్ర విఏఓ సంఘం ఆదేశాల మేరకు ఆదివారం గూడూరు మండలంలోని అన్ని గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న విఏఓలు గూడూరులో స్థానికసర్పంచులు నునవత్ రమేష్, ఎంపీటీసీ కత్తి స్వామీలకు సమ్మెనోటీసులు అందజేశారు.న్యాయపరమైన సమస్యలను పరిష్కారమయ్యే వరకు తమకు మద్దతుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఏఓల మండల అధ్యక్షులు దారం శ్రీలత, కార్యదర్శి పురుషోత్తం, కోశాధికారి శ్రీలత, క్లస్టర్ బాధ్యులు మల్లేష్, కళ్యాణి, వసంత, శారద పద్మ సుగుణలు పాల్గొన్నారు

ఆదివాసీ హక్కుల రక్షణకై పోరాడుదాం : ఎంపీపీ

నవతెలంగాణ-బయ్యారం



ఆదివాసి హక్కుల రక్షణకై పోరాడుదామని గుండాల ఎంపీపీ ముక్తి సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నర్సాపురం గ్రామంలో మాజీ జెడ్పిటిసి పూనెం బిక్షం అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీల పోరాటాల ఫలితంగా అనేక చట్టాలను ఆదివాసీల హక్కుల రక్షణ కోసం ఏర్పడ్డాయని కానీ ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడానికి కుట్రలు పన్నుతున్నదని దీనిలో భాగంగానే 2022 అటవీ సంరక్షణ నియమాల చట్టాలను తీసుకువచ్చిందని దీని ఫలితంగా ఆదివాసీలు తమ హక్కుల రక్షణ కోసం పోరాడి సాధించుకున్న చట్టాలు మొత్తం రద్దు అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి గిరిజన కుటుంబానికి పది ఎకరాల భూమి కల్పించాలని చట్టం ఉన్నప్పటికీ దానిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పేరుతో ఆదివాసీల భూములను అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని దీనితో ఆదివాసీల జీవనోపాధి దెబ్బతిని వలసలు బోతున్న పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు.మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పోడు భూములకు పట్టాలిస్తానని కేసీఆర్ ఎన్నికల సందర్భంగా ఇల్లందులో జరిగిన సభలో బహిరంగంగానే హామీ ఇచ్చినప్పటికీ నేటికీ ఆ హామీ నెరవేర్చలేదని అన్నారు. ఫిబ్రవరిలో పట్టాలు పంపిణీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వకుండా నాన్చుడు ధోరణి అవలంబిస్తుందని ఇప్పటికైనా పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీలు తమ హక్కుల రక్షణ కోసం నేడు ఉద్యమించాల్సిన అవసరం ఉందని కొమరం భీమ్, బిర్సా ముండా, లింగన్న, బాటన్న, కోటన్న, మురళి, గణేష్ లాంటి అనేక మంది ఆదివాసి అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని అప్పుడే మన హక్కులు రక్షింపబడుతాయని ఆదివాసీలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సదస్సులో చింతా వెంకన్న, హరేం నరేష్, పెనుక భరత్, పూనెం పాపారావు, పొడుగు వెంకన్న, తుర్సం వెంకన్న, కల్తీ పోశాలు, హరేం భద్రయ్య, చంద్రకళ, లక్ష్మి, మూతి రాములు, వట్టం బిక్షం, దబ్బా వెంకటనర్సు, లింగాల నరేష్, కొత్త రాందాస్, కాయం పాపయ్య, పాయం రాములు, పూనెం శ్రీను, బచ్చలి మోహనరావు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలి : నవీన్

నవతెలంగాణ-పాలకుర్తి



బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతంచేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి ఆత్మీయ సమ్మేళనాల ప్రదేశాలను జడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్పుర్రి శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలో ఆత్మీయ సమ్మేళలాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎంపీటీసీస్థానాలను కలిపి ఒకే చోట ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉష పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు ముత్తినేని కర్ణాకర్, మేడిద సమ్మన్న, గంట భాస్కర్, షీలా లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నలుగురు నకిలీ పోలీసుల అరెస్ట్



నవతెలంగాణ-పాలకుర్తి

పోలీసులమని నమ్మించిన వ్యక్తులు పట్టుబడడంతో కటకటాలకు వెళ్లిన సంఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లిలో చోటు చేసుకోగా ఆదివారం పోలీసులు నకిలీ పోలీసులను పాలకుర్తిలో అరెస్టు చేశారు. పాలకుర్తి సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట ఏసిపి సుందరగిరి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం కొడకండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 30వ అర్ధరాత్రి లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన పడమటింటి నవీన్, చుక్క యాకన్న అలియాస్ యాకస్వామి, నామాల ఉదయ్, జిలకర సోమేశ్వర్‌లు ఇలాంటి కష్టం చేయకుండా సులువుగా సంపాదించుకునేందుకు పథకాన్ని రచించారని తెలిపారు. నకిలీ పోలీసులుగా చలామణి అవుతున్న నేరస్తుల గురించి కొడకండ్ల పోలీసులకు ఫిర్యాదు అందడంతో దర్యాప్తు చేపట్టగా నకిలీ పోలీసుల ముసుగులో వసూళ్లకు పాల్పడ్డారని తేలిందని అన్నారు. నేరస్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా వాస్తవాలు ఒప్పుకున్నారని అన్నారు. నకిలీ పోలీసులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. నిందితుల నుండి నాలుగు సెల్‌ఫోన్లతో పాటు 30వేల రూపాయల నగదును, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనపరచుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ డి.విశ్వేశ్వర్ పాలకుర్తి ఎస్సై తాళ్లశ్రీకాంత్, యాకూబ్ హుస్సేన్, దేవరుప్పుల ఎస్సై మునావత్ రమేష్ నాయక్, కొడకండ్ల ఎస్సై రమేష్, సిబ్బంది త్యాగరాజు పాల్గొన్నారు.

కుమ్మరికుంట్లలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శలు

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్ల ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్నకు ఇటీవల హార్ట్ స్ట్రోక్ రావడంతో వారిని ఎమ్మెల్యే ఆదివారం పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలిగించారు. అదేవిధంగా ఇటీవల విద్యుత్ షాక్‌తో చనిపోయిన కారు పోతుల వెంకన్న యమునా దంపతుల కుమారుడు కార్పోతుల వరుణ్ సందేశ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి ఎంపీపీ ఉమా, పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము, మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ దంతాలపల్లి మండల అధ్యక్షులు ధర్మారపు వేణు, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు వీరబోయిన కిషోర్, టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకృష్ణ, మండల నాయకులు దుండి వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి వెంకటరెడ్డి, కడుదుల మధుకర్ రెడ్డి, మంగి రామ్మూర్తి, రాచకొండ రామ్మూర్తి, దుబ్బాకుల ఐలయ్య, సత్తయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తండా రాములు, ప్రధాన కార్యదర్శి పాక ధర్మయ్య, అఖిలేష్, అశోక్ వెంకన్న ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. ఆదివారం నియోజక పరిధిలో బీఆర్ఎస్ వార్డు సభ్యులు ఎనగందుల అశోక్, కొలిపాక మహేందర్, బత్తిని నాగరాజ్, శివప్రసాద్, శ్రీకాంత్, శివసాయి పార్టీలో చేరగా ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజక వర్గంలో ఇద్దరూ ఉపముఖ్య మంత్రి స్థాయికి చేరిన నాయకులున్నా అభివృద్ధి శూన్యమేఅన్నారు. ఈకార్యక్రమంలో ఇనుగాల కార్తీక్, శక్తి కేంద్ర ఇంచార్జ్ తాళ్లపల్లి కిషోర్,శ్రీధర్, బల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ



5

జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ

సోమవారం 10 ఏప్రిల్ 2023

సీనియర్ జర్నలిస్ట్ సారయ్య మృతి

పలువురు నాయకుల సంతాపం

నవతెలంగాణ- కాటారం

తెలుగు దినపత్రికల్లో సుమారు 28 ఏళ్ల పాటు సేవలందించిన సీనియర్ జర్నలిస్ట్ నారమల్ల సారయ్య (50) శనివారం చనిపోయారు. గత నెల 20న ద్విచక్ర వాహనంపై మహముత్తారం వెళ్లి వస్తుండగా చింతకానీ క్రాస్ సమీపంలో జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా హైదరాబాదులో నిమ్స్ కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మతి చెందారు. సారయ్య పార్థివ దేహానికి ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ మనం పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తూ అనేక ప్రజా సమస్యలపై మానవీయ కథనాలను అందించారని అన్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే సారయ్య మతి పట్ల సంతాపం తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, ఎంపీపీ సమ్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, టి యు డబ్ల్యూ జే హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీకష్ణ, సీనియర్ రిపోర్టర్ కార్ంగుల శ్రీనివాస్, ప్రజా పక్షం స్టాఫ్ రిపోర్టర్ సుధాకర్, తెలంగాణ గౌడ కల్లు గీత వత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మారగోని శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అరిగెల వెంకటరాజం గౌడ్, సర్పంచ్ జంగిలి నరేష్, అంగజాల అశోక్ కుమార్, పత్రిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సారయ్య మతి తీరనిలోటు

నవతెలంగాణ-మల్హర్‌రావు

సీనియర్ జర్నలిస్టు నారామల్ల సారయ్య రోడ్డుప్రమాదంలో మతి చెందడం పత్రిక రంగానికి తీరనిలోటని బిసి వర్కింగ్ జర్నలిస్ట్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు,ఐజేయు కోశాధికారి చింతల కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు ఆర్థిక సహాయం

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నారమల్ల సారయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ శనివారం మతి చెందారు. ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు స్వగ్రామైన ధన్వాడకు వెళ్లి సారయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సారయ్య మతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా రూ.5000 అందించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతెన సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు బండమోహన్ , ప్రధాన కార్యదర్శి అంబాల సంపత్, కోశాధికారి కడపాక రవి, సహాయ కార్యదర్శి మంత్రి రాజబాబు, జిల్లా నాయకులు గుంటి రాములు, ఐజే యు జిల్లా అధ్యక్షులు సామంతుల శ్యామ్ , బీసీ సంఘం జిల్లా నాయకులు జాలిగం రాజు పాల్గొన్నారు..

ఏప్రిల్ 15వరకు గడువు పొడగింపు

నవతెలంగాణ-కేయు క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయం ఇటీవల వివిధ సబ్జెక్టు లలో నిర్వహించిన పిహెచ్‌డి ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ వివిధ విభాగాల డీన్‌లు ఇచ్చిన నోటిఫికేషన్ గడువు ఏప్రిల్ 10 వ తేది వరకు ఉన్న విషయం విదితమే. ఆ గడువును ఏప్రిల్ 15 (శనివారం) వరకు పొడిగిస్తునట్టు, అర్హత సాధించిన అభ్యర్థులు సంబందిత డీన్ లకు దరఖాస్తులు సమర్పించాలని విశ్వవిద్యాలయ అడ్మిషన్‌ల డైరెక్టరేట్ సంచాలకులు ఆచార్య ఎస్ వాసుదేవ రెడ్డి ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.kakatiya.ac.inలో చూడవచ్చు అని అన్నారు.

మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి

నవతెలంగాణ-సుబేదారి

మహాత్మా జ్యోతి రావు పూలే 197వ జయంతి ఉత్సవాలు 11న మంగళవారం ఉదయం 9 గంటలకు హనుమకొండలో ములుగు ఎక్స్ రోడ్డు జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రామిరెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానిక కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొని పుష్పాలతో నివాళులర్పించుతారని పేర్కొన్నారు.

సర్పంచ్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు కొంగర లక్ష్మి, కొంగర చేరాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. బాధిత కుటుంబాలను ఆదివారం స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఒక్కొక్క కుటుంబానికి రెండు వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ పోతుగంటి సరోజన మల్లయ్య, వార్డు సభ్యులు అంకేశ్వరపు కుమారస్వామి, దుబాసి కష్ణమూర్తి, కొంగరి జగన్ పాల్గొన్నారు.

ఆదివాసీ ఉద్యోగుల పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కొత్తూరు మొట్లగూడెం గ్రామపంచాయతీ బొమ్మాయిగూడెంకు చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు వట్టం పుల్లయ్య(80) ఆదివారం మృతిచెందగా ఆయన కుటుంబాన్ని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కష్ణ ప్రసాద్, నాయకులు కొండా చెంచయ్య, తల్లడి నాగేశ్వరరావు, తోలెం కష్ణయ్య, మద్దెల అంజయ్య తదితరులు పరామర్శించారు. 1986 సంవత్సరంలో ఉపాధ్యాయ వత్తిలో చేరిన పుల్లయ్య ఈ ప్రాంతంలోని ఎందరో గిరిజన కుటుంబాలకు విద్యనంధించి ఉన్నత చదువులు చదువుకునేలా ముందున్నారని ఆయన సేవలను కొనియాడారు. అంత్యక్రియలు సోమవారం జరుగుతాయని మండలంలోని గిరిజన ఉద్యోగులు హాజరై ఆయనకు నివాళులర్పించాలని వారు కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం సోమిడి గ్రామానికి చెందిన సెంట్రింగ్ మేస్త్రి పాలడుగుల రమేష్ ఇటీవల మతి చెందగా ఆదివారం దశదిన కార్యక్రమాన్ని నిర్వహించగా శ్రీ స్వామి వివేకానంద గహ నిర్మాణ కార్మిక సంగం కాజీపేట్ మండలం కమిటీ బాధ్యులు, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఇమ్మడి బాబు, ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు, గౌరవ అధ్యక్షులు ఎర్ర రాజు, రాజారపు స్వామి లు హాజరై పాలడుగుల రమేష్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు 10000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల వీరాస్వామి, కుంచం రాజు, వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల శివ, టౌన్ అధ్యక్షులు సిరికొండ భిక్షపతి, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరబోయిన సాయికుమార్, కొండన్న, కోశాధికారి రఘుపతి రెడ్డి, గుర్రాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవ తెలంగాణ టేకుమట్ల

మండలంలోని కలికోట గ్రామ మానేరు శివారు నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఆదివారం పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై చల్ల రాజు తెలిపారు. రేగొండ మండల కేంద్రానికి చెందిన పట్టెం కోటి, పట్టెం శంకర్ లకు చెందిన ట్రాక్టర్లు అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న క్రమంలో గర్మిళ్లపల్లి గ్రామంలో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

సహాయం మాత తల్లి అనుగ్రహంతో ప్రజలు సుభక్షంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ దాటికొండ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని రిజర్వాయర్ ప్రాంతంలో ఆదివారం క్రీస్తు పునరుత్థాన మహొత్సవ ఇస్టర్ పండుగ సందర్భంగా సహయమాత పుణ్యక్షేత్రం ప్రతిష్ట మహొత్సవం కార్యక్రమం విచారణ ఫాదర్ కే జోసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా వరంగల్ పీఠాధిపతులు బిషప్ ఉడుముల బాల, విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే రాజయ్య దంపతులు హాజరయ్యారు. ఈస్టర్ పర్వదినం పురస్కరించుకొని క్రీస్తు పునరుత్థాన మహొత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ సహాయమాత పుణ్యక్షేత్రంను వారు ప్రారంభించి మాట్లాడారు. హింస,ద్వేషాలు మరణాన్ని మాత్రమే ఇస్తాయనీ,అదే ప్రేమ, క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయన్నారు. ఇది నిరూపించడానికే సమాధినుండి క్రీస్తు సజీవుడై తిరిగివచ్చాడని తెలిపారు. ఈ రోజును క్రీస్తు పునరుత్థాన దినంగా అదే ఈస్టర్ పర్వదినంగా క్రైస్తవులు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ తాటికొండ జోసెఫ్, గంగారపు అనిల్, గంగారపు అను కిరణ్, సహాయమాత కమిటీ సభ్యులు బొడ్డు ప్రభుదాస్, పోలుమారి గోపాల్, మాచర్ల రవీందర్, ఏలియా,ఉపదేశి కమలాకర్, సంఘ పెద్దలు ఇసంపల్లి రమేష్, కొట్టే గణేష్, మాచర్ల ప్రవీణ్, గంగారపు రమేష్, బొడ్డు సురేందర్, కొట్టే భాస్కర్, నక్క ప్రవీణ్, గబ్బిటా చార్లెస్, రాజన్ బాబు, కొట్టే భాస్కర్ పాల్గొన్నారు.

ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ గుండ్ల సింగారం తెలుగు బాప్టిస్ట్ చర్చి, 66వ డివిజన్ హసన్‌పర్తి సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్, కల్వరి ప్రార్ధన మందిరం, 55వ డివిజన్ కోమటిపల్లి (కత్తి గుట్ట) పరిశుద్ధ మరియమ్మ దేవాలయంలో జరిగిన ఈస్టర్ పండుగ వేడుకల్లో వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నిర్వహించిన ఈస్టర్ వేడుకలలో చర్చి ఫాస్టర్‌లు, ఫాదర్‌లు ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునిల్‌కుమార్, జక్కుల రజితవెంకటేశ్వర్లుయాదవ్, బీఆర్ఎస్ నాయకులు పావుశెట్టి శ్రీధర్, క్రైస్తవ సోదరులు ఇమ్మడి సుదాకర్, జన్ను సారయ్య, మట్టెడ సురెందర్, జన్ను చేరాల, ఆరెపల్లి శ్రావణ్‌కుమార్, బోడ యుగందర్, మేకల యుగందర్, స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



పాల్గొన్న మాజీ డీసీసీబీ చైర్మన్ జె జంగా రాఘువరెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండలోని జక్రియ ఫంక్షన్ హాల్‌లో రంజాన్ ఉపవాస దీక్షలు సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ముస్లిం సోదరులు ఎల్లవేళలా అండదండలు అందించాలని కోరారు. కొన్ని మతత్వ పార్టీలు కులాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు పొందాలని చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో 62వ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ 63వ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ రేపల్లె శ్రీనాథ్, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, హనుమకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల కోసంప్రశ్నాపత్రాలను లిక్ చేయించిన బండి సంజయ్

నవతెలంగాణ-మంగపేట

రాజకీయ స్వార్థం కోసం పదవతరగతి పశ్నాపత్రాలను లీక్ చేయించి విద్యార్థుల జీవితాలతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చెలగాటం ఆడడం సరైందికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి అన్నారు. ఆదివారం మండలంలోని కమలాపురం అంబేద్కర్ సెంటర్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాజకీయాల లబ్ది కోసం పదవ తరగతి విద్యార్థుల పేపర్ లీక్ చేయించడం దుర్మార్గమన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం రాష్ట్రం ప్రజల్ని తమ వైపు తిప్పుకోవడం కోసం పేపర్ లీకులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి వచ్చిన తర్వాత విద్యార్థులపై దాడులు దౌర్జనలు పెరిగాయన్నారు. పేపర్ లీక్ చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు హేమంత్, సిద్ధు, మండల నాయకులు వంశి రెడ్డి, రాము, సాత్విక్, చిన్ను, జిల్లా కమిటీ సభ్యులు జాగటి రవితేజలు పాల్గొన్నారు.

గొపు రాజి రెడ్డికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఘన నివాళి



నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం నర్సా పూర్ ఎంపిటిసి గొపు స్వప్న - వాసుదేవ రెడ్డి పెద్ద నాన్న గొపు రాజి రెడ్డి అనారోగ్య కారణంతో ఆదివారం మతిచెందగా పాపయ్య పల్లె గ్రామంలో రాజి రెడ్డి స్వగహంలో అయన భౌతికాయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొరిక గోవింద్ నాయక్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి రాజి రెడ్డి భౌతకాయానికి వారు నివాళి అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి రాజి రెడ్డి అత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ సానుభూతి తెలియజేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తో పాటు అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి,మండల పరిషత్ అధ్యక్షురాలు బుర్ర రజిత - సమ్మయ్య,పిఎసిఎస్ చైర్మన్ కసర్ల కుమార్,మాజీ మండల అధ్యక్షుడు కురెళ్ళ రామాచారి, ఎంపిటిసి పొశాల అనిత వీరమల్లు,తోగరు అశోక్, సర్పంచులు అశోక్, జగన్ మోహన్ రావు,శ్రీధర్, డోలి రజిత శ్రీను,గ్రామ పార్టీ అధ్యక్షులు సుత్రపు కర్ణకార్,అన్న రవి,నర్ర భద్రయ్య,రవిందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి స్వామి రావు,అత్మ డైరెక్టర్ కుతుబ్ద్దిన్,మండల ప్రధాన కార్యదర్శి కావటి మల్లయ్య,సీనియర్ నాయకులు చిగురు రంగా రావు,బాబు రావు,కంది యాదవ రెడ్డి,యువజన విభాగం నాయకులు రాజ్ కుమార్,వార్డు సభ్యులు అనిల్, బొడ రాములు,రాం చందర్,శ్రీను స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిని నిండాముంచుతున్న బీఆర్ఎస్, టీబిజికెఎస్

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి



నవతెలంగాణ- భూపాలపల్లి

సింగరేణిలో బొగ్గుబ్లాక్ లను వేలంపాట ప్రక్రియ ప్రైవేటు పాపం రాష్ట్ర ప్రభుత్వానిదే అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కోసమే ఈ డ్రామాకు తెరలేపుతున్న టీబీజీకేయస్ గత ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హమీల అమలు చేయించడంలో పూర్తిగా వైఫల్యం అయిందన్నారు. నిజంగా బిఆర్ స్ పార్టీ కీ చిత్త శుద్ధి ఉంటే సింగరేణికి టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టవలసిన 25 వేల కోట్ల రూపాయల బకాయిలు కట్టి అప్పుడు మీరు దీక్ష చేయాలని కీర్తి రెడ్డి మండిపడ్డారు. ఎవరికి చిత్తశుద్ధి ఉంది లేదనేది ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. సింగరేణి కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకునేదన్నారు. 49శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం 1650 కోట్లు సింగరేణి అభివద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే 51శాతం వాటా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కోసం ప్రకటించింది గుండు సున్నా అన్నారు. జేబీసీసీఐలో సభ్యత్వం లేని టి.బి.జి.కె.ఎస్ కు, తేరాస ఎమ్మెల్యేలకు కొంగ జపాలు, దొంగ దీక్షల నాటకాలతో కార్మికులకు మభ్యపెట్టి కార్మికుల ఓట్లను కుల్లగొట్టాలని చూస్తున్నారన్నారు. సింగరేణి వ్యవస్థను అప్పుల కుంపటిలోకి నెట్టుతున్నది బి ఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని కీర్తి రెడ్డి ప్రశ్నించారు. మహేష్ రెడ్డి అనే కాంట్రాక్టర్ ఎవరు సింగరేణికి అతనికి ఏమి సంబంధం ఇతని ఎవరి బినామీ అని అన్నారు. 2015 సంవత్సరంలో తాడిచర్ల బొగ్గుబ్లాక్ మొదలుకొని కోల్ బెల్ట్ ప్రాంతమంతా కూల్ బ్లాక్‌లను వేలంపాట ప్రభుత్వం అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఓటమి భయంతో సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు రాకుండా జాప్యం చేస్తుందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ సంస్థ బిఎస్ఆర్ లో పోతే నష్టాల ఊబి నుండి కాపాడిన ఘనత అప్పటి బీజేపీ దేశ ప్రధానమంత్రిగా ఉన్న అటల్ బిహారీ వాజ్ పేయి దన్నారు. సింగరేణికి 600 కోట్లు రూపాయలు మారిటోరియం ఇచ్చి. సంస్థ మను గడకు కార్మికుల సంక్షేమం కొరకు ఎంతో కృషి చేశారన్నారు. కార్మికుల సమిష్టి కషితో ఈరోజు సంస్థ లాభాలని తెచ్చిపెడుతుందన్నారు. సింగరేణి అధిక లాభాలలో నుండి రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు వేసి కార్మికులకు తక్కువ లాభం చూపిస్తూ అందులో తక్కువ వాటా ప్రకటిస్తూ కార్మికులను మోసం చేస్తున్నది వాస్తవం కాదా అని అన్నారు. సింగరేణిలో వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటివరకు అమలుకాలేదన్నారు .కోల్ ఇండియా తరహా కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలను చెల్లిస్తామని కాంట్రాక్ట్ కార్మికులు నెలల తరబడి సమ్మె చేసినప్పుడు,ఎమ్మెల్యేదీక్ష చేయకుండా చోద్యంచూసి హైపవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో అమలు చేయించడంలో ఫైసలు ఏమైందని కీర్తి రెడ్డి అన్నారు.

బండారిగుడెంలో వైద్య ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి బండారిగుడెంలో వైద్యాధికారి కారం నిఖిల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు, చంటి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 55 మంది వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య సూచనలు సలహాలు ఇచ్చినట్లు వైద్యులు నిఖిల్ కుమార్ తెలిపారు. పోషకాల ఆహారం తీసుకోవాలని, ప్రతి రోజు వ్యాయామం చేస్తూ తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. శారీరక, మానసిక వత్తిడి తగ్గించుకొని ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని పోషక విలువలు లేని చిరు తిండికి పెద్దలు దూరంగా వుంటూ పిల్లలను కూడా వుంచాలనారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎం సోమలక్ష్మి, ఆశలు వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. .

కాటాపూర్ గ్రామంలో బలగం సినిమా ప్రదర్శన..



నవతెలంగాణ- తాడ్వాయి

ప్రస్తుత సమాజంలో బంధుత్వాలను మరిచి అన్నదమ్ముల ఆప్యాయతలను మరచి భూముల కోసం ఆస్తుల కోసం అన్నదమ్ముల మధ్య పచ్చి గడ్డి వేస్తే పగ్గుమంటున్న రోజులు ఇవి. ఇలాంటి రోజుల్లో హాస్యనటుడు వేణు దర్శకత్వంలో విడుదలైన బలగం సినిమాను మండలంలోని కాటాపూర్ గ్రామంలో పాత బస్టాండ్ సెంటర్ వద్ద శనివారం ప్రదర్శించారు. గ్రామస్తులతో కలిసి రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, రామాలయం చైర్మన్ దిడ్డి మోహన్ రావు, నవ యువ చైతన్య రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రాజ్ కుమార్, సర్పంచ్ గౌరమ్మ, ఉప సర్పంచ్ వుప్పు మల్లయ్య, కాయితి బ్రహ్మాచారి, కిరాణం చారి, తడక హరీష్, పల్నాటి ముకుందం, నరేష్, వహీద్, కుసుమ వెంకటేశ్వర్లు, మద్దూరి రాములు, దిడ్డి మల్లయ్య దానక నరసింహారావు, అబిద్ హుస్సేన్, జి క్రియ లు వీక్షించారు. స్వార్థాలతో ద్వేషాలతో దూరం అవుతున్న బంధాలకు బలగం సినిమా కనువిప్పు కలిగిస్తుందన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హసన్‌పర్తి

గవర్నమెంట్ ప్రాక్టీసింగ్ హైస్కూల్-1983 ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రుల ఆత్మీయ కుటుంబాల సమ్మేళనం ఆదివారం బీమారం తులసి గార్డెన్స్‌లో ఉల్లాసబరితంగా నిర్వహించారు. పూర్వ వరంగల్ జిల్లాలో వివిధ ప్రాంతాలతో పాటు వివిధ దేశాల్లో స్థిరపడిన మిత్రులు 40 సంవత్సరాల తర్వాత కలుసుకొని పాఠశాల సమయంలో తాము గడిపిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతున్న మిత్రులను ఆత్మీయంగా అభినందిస్తూ, సన్మానాలు చేశారు. మానసికోల్లాస క్రీడలు, సామూహిక భోజనాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో బాలకిషన్, ధర్మ ప్రకాష్, కె.వి.గోపాల్, అంకం సతీష్‌కుమార్, ఈశ్వర్‌సింగ్, రాజేందర్, విజయ్ శివారెడ్డి, నరసింహారెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఈస్టర్ ర్యాలీ

నవతెలంగాణ - నడికూడ

మండల కేంద్రంతో ఈస్టర్ ను పురస్కరించుకొని సీఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఈస్టర్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాస్టర్ వాట్సన్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దుప్పటి మొగిలి దుప్పటి రవి దుప్పటి సుమన్ సంఘాల సుమన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



హ్యూమన్ రైట్స్ గణపురం మండల అధ్యక్షుడి గా రమణ

నవతెలంగాణ- గణపురం

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గణపురం మండల అధ్యక్షులుగా గాంధీనగర్ గ్రామానికి చెందిన కూతురు రమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బుర్ర రమేష్. రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీకాంత్. భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నాగరాజు. జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామి. హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కర్ణాకర్ ఉపాధ్యక్షులుగా దుంపరాజు. సదర్ లాల్. కర్రు రఘుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



ప్రజారోగ్యమే బీఆర్ఎస్ లక్ష్యం

బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజారోగ్యమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్ అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధి చింతగట్టులో శ్రీవినాయక మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో డాక్టర్ దినేష్‌వర్మ, డాక్టర్ పి.సుప్రియ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మగుడి దగ్గర నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి నలుగురిలో ఒకరికి దంత సమస్యలు వస్తున్నవన్నారు. దంత సంరక్షణ కోసం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు ఇచ్చిన సూచనలు పాటించి రక్షించుకోవాలన్నారు. గ్రామ ప్రజలు దంత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ఛైర్మన్ పుల్ల సదానందం, డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు, రాజ్యలక్ష్మి, దర్మవీర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు సుభిక్షంగా ఉండాలి

నవతెలంగాణ - నడికూడ

తెలంగాణ రాష్ట్రంలో రైతుల పాడి పంటలు పండి రైతులు అభివృద్ధి చెందాలని, ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొంది లాభాలు రావాలని బీసీ రైతు సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్ రావు కోరారు. ఆదివారం ఇల్లంతకుంట శ్రీ సీతారాముల వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. రాష్ట్రంలో ఆరుగాలం కష్టించి పంట చేతికి వచ్చే సమయంలో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయనతోపాటు బీసీ సంఘ నాయకులు ఇటుకల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ పోటీలకు ఎర్ని ప్రవీణ్ ఎంపిక



నవతెలంగాణ-మహదేవపూర్

నేషనల్ క్రికెట్ లీగ్ నిర్వహించిన స్టేట్ పోటీల్లో పలిమేల మండలం పంకేన గ్రామానికి చెందిన ఎర్ని ప్రవీణ్ ఎంపికయ్యాడు. స్టేట్ ట్రయల్స్‌లో బౌలింగ్ ద్వారా 3 వికెట్లు తీసి అద్భుత ప్రదర్శన కనబరిచడంతో ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రోత్సహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

నల్లా నీరు సమస్యను పరిష్కరిస్తున్నాం

సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నల్లా నీరు సరఫరాలో ఇబ్బందులను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని సర్పంచ్ శ్రీపతిబాపు తెలిపారు. బోర్ వెల్ మోటార్ కాలిపోవడం వల్ల,మరమ్మత్తులు చేస్తున్నామని, సాధ్యమైనంత తొందరగా నల్లా నీరు అందేలా చూస్తామని అన్నారు. మిషన్ భగీరథ నీరు సరఫరా లో ఇబ్బందులు తలెత్తినప్పుడు బోర్ వెల్ ద్వారా వాటర్ ట్యాంక్ నింపుకొని నల్లా నీరు సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చూస్తామని అన్నారు.

అధికారులు లేక ప్రజా సమస్యలు పెండింగ్



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో పూర్తిస్థాయిలో అధికారులు లేకపోవడంతో మండల ప్రజలు సమస్యలు తొందరగా క్లియర్ కాకపోవడం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ కార్యాలయంలో 15 రెవెన్యూ గ్రామాలలో 56,476 మండల ప్రజలు ఉన్నారు. ఈ కార్యాలయంలో ఏమైనా భూతాగాదాలు వచ్చినా... భూమి సర్వే చేయాలన్న కూడా సర్వే నిర్వహించే సర్వేయర్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కార్యాలయంలో సర్టిఫికెట్లు వివిధ రకాల పనులను నిర్వహించే సీనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉంది. అధికారి బదిలీపై వెళ్లగా తర్వాత ఎవరు రాకపోవడంతో ఆ సీటు ఖాళీగా ఉండి ఆ శాఖకు సంబంధించిన పనులు పూర్తిస్థాయిలో సహకరించేవారు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ డిప్యూటేషన్ పై ఇటీవల నూతనంగా ఏర్పడిన మండలంలోకి వెళ్లిపోయాడని ఆ తర్వాత ఈ ఖాళీ అయిన సీట్లోకి ఏ అధికారి రాకపోవడంతో ఈ సీటు కూడా ఖాళీగా ఉంది. మరోవైపు రికార్డులు రాసుకునే అధికారి లేక పోవడంతో ఇబ్బందులు పాలవుతున్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఒక తహసీల్దార్, ఒక డిప్యూటీ తహసీల్దార్ మాత్రమే ఉండి పని భారం వారిద్దరిపై పడుతుందని ప్రజలు తెలుపుతున్నారు. ముఖ్యంగా కుల,నివాస,ఆదాయ, ఫ్యామిలీ మెంబర్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ సంబంధించినవి చూడాలంటే కార్యాలయంలో ఇద్దరు ఆర్ఐ ఉండాలి కానీ ఒక ఆర్ఐ మాత్రమే ఉన్నారు. సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ సర్వేయర్‌తో పాటు ఒక అటెండర్ కూడా లేక పోవడంతో కార్యాలయంలో ప్రజలు అనేక ఇబ్బందులు ప్రజలుపడుతున్నారు. అధికారులు స్పందించి కార్యాలయంలో పూర్తి స్థాయిలో ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేస్తే కార్యాలయంలో మండల ప్రజాసమస్యలు తక్షణమే పరిష్కరించే అవకాశాలు ఉంటాయని ప్రజలు అంటున్నారు.

పెరుమాండ్ల తిలక్ బాబు, సీపీఎం మండల కార్యదర్శి, నెల్లికుదురు



ఈ కార్యాలయంలో వివిధ రకాల విధులు నిర్వహించే అధికారులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో మండల ప్రజల సమస్యలు పరిష్కరించ డానికి ఇబ్బందికరంగా ఉందని పై అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ఈ కార్యాలయంలో అధికారులను నియమించి మండల ప్రజలకు సహకరించాలని సీపీఎం మండల కార్యదర్శి తిలక్ బాబు కోరుతున్నారు. సర్వే లేక భూ సర్వేలు చేయడానికి ఇబ్బందిగా ఉందని జూనియర్ అసిస్టెంట్ లేకపోవడంతో రికార్డులు, డిఐ నెంబర్ వేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే జిల్లా అధికారులు స్పందించి ఈ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నారు.

ఈసంపల్లి సైదులు, సీఐటీయూ మండల కార్యదర్శి, నెల్లికుదురు



ఈ తాసిల్దార్ కార్యాలయంలో పూర్తిస్థాయిలో రెవెన్యూ కార్యాలయానికి కావాల్సిన అధికారులు లేకపోవడంతో మండల ప్రజలు వివిధ రంగాల్లో పనులపై వస్తే గతంలో వెంటనే స్పందించేవారు. కానీ నేడు అధికారులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంటున్నారు. పిల్లలకు కులం, నివాసం,ఆదాయం సర్టిఫికెట్‌తో పాటు ఫ్యామిలీ మెంబర్స్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి అప్లై చేసుకుంటే వాటిని ఎంక్వయిరీ చేసి రాసేది విఆర్వోలు లేదా ఎమ్మార్వో లేదా ఆర్ఐ సంతకాలు చేసి పై అధికారికి పంపించే వారని ఇప్పుడు ఒకే ఎమ్మార్వో అన్ని రకాల పనులను నిర్వహించడం వల్ల పనికొత్తిడి పెరిగి ఇబ్బంది పడుతున్నాడని, దీంతోపాటు ఒక్కరోజు రెండు రోజులు కావాల్సినపనులు వారం రోజుల పాటు పెండింగ్‌లో పడుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనాపై అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో కార్యాలయ సిబ్బందిని భర్తీ చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని కోరుతున్నారు.

పెరుమాండ్ల బాబు గౌడ్ మండల మాజీ సీఐటీయూ కార్యదర్శి, నెల్లికుదురు



ఈ కార్యాలయంలో తాసిల్దార్ సబ్ రిజిస్టర్ పనులు నిర్వహణ చేస్తూ అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తూ ఒక్కడే ఉంటూ వదిలి వేస్తున్న సందర్భంగా ఇటీవల జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లో అతనికి పరీక్ష విభాగాన్ని చూడాలని పై అధికారులు ఆదేశించడంతో అధికారి వెళ్లడం వల్ల ఇప్పటికే పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఈ కార్యాలయంలో ప్రజల సమస్యలు ఇబ్బందులు పడుతున్నారని ఉన్న అధికారి కూడా పరీక్ష నిర్వహణ చూసుకొని తిరిగి మల్ల కార్యాలయానికి వచ్చి పనులు నిర్వహించడంతో అతని కూడా పని భారం ఒత్తిడి పెరిగి ఇబ్బంది పడుతున్నాడని పై జిల్లా అధికారులు స్పందించి రెవిన్యూ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాము.

రైతు, కూలీలు తలుచుకుంటే కేంద్రం దిగి రావాలే: ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-చెన్నారావుపేట



నియోజకవర్గంలోని రైతు కూలీలచే రెండు లక్షల పోస్టల్ కార్డుల ద్వారా జాతీయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రికి సందేశాన్ని నింపి నిరసన వ్యక్తం చేస్తే కేంద్రం దిగి రావలేనని నర్సంపేట శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మరాయనీపహాడ్ గ్రామ సిఎస్ఐ చర్చిలో క్రిస్టియన్లు నిర్వహించిన గుడ్ ఫ్రైడే వేడుకలకు హాజరై కేక్ కట్ చేసి, పాస్టర్లను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి మనిషికి యేసుక్రీస్తు బోధనలు అవసరమని కరుణామయుడు కృప ఎల్లప్పుడు తోడుగా ఉండాలని ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తిమ్మరాయనిపాడు రైతుల కోరిక మేరకు పాకాల వాగులో చెక్ డ్యాం నిర్మాణానికి మూడు కోట్ల నిధులు మంజూరయ్యాయని, రేపు, ఎల్లుండి సంబంధిత అధికారులు వచ్చి సర్వే నిర్వహిస్తారని వెంటనే చెక్ డ్యాం నిర్మించి ఎండాకాలం వరకు పూర్తి చేస్తామని రైతులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హామీ ఇవ్వడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, జెడ్పి కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, పిఎసిఎస్ చైర్మన్ మురారి రవి, జోనల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ జెడ్పిటిసి బుర్రి తిరుపతి, మాజీ ఎంపీపీ జక్కా అశోక్, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రామ్ రెడ్డి, తూటి శ్రీనివాస్, సర్పంచులు కొండవీటి ప్రదీప్ పావని, బోడ భద్రు నాయక్, లాలు నాయక్,

పార్టీయే నా బలం... కార్యకర్తలే నా బలగం : ఎమ్మెల్యే రెడ్యా

నవతెలంగాణ-దంతాలపల్లి



పార్టీయే బలం... పార్టీ కార్యకర్తలే నా బలగం. పార్టీని కన్న తల్లిలా చూసుకోవాలి. మనమంతా పిల్లలం.. మనలో కొద్దిపాటి తేడాలుంటే సర్దుకుపోవాలి. సమస్యలేమైనా ఉంటే పక్కన పెడదాం. అంతా కలిసి కట్టుగా ఉండాలి. మన సీఎం కెసిఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం. ఇంకా చేయాల్సిందేమైనా ఉంటే చేసుకుందాం. అంతా ఆత్మీయంగా ఉందామని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేయనున్న ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలతో మాట్లాడారు. మనలో మనకు చిన్న సమస్యలుంటే పక్కన పెడదాం. అన్నా దమ్ములోలె కలిసికట్టుగా ఉందాం అని ఎమ్మెల్యే రెడ్యా తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాముగౌడ్, ఎంపీపీ ఉమా మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, సర్పంచ్ పురం మండల అధ్యక్షులు పెండ్యాల నరేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల,రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

బలిజ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులుగా మహాదేవుని జగదీష్

నవతెలంగాణ-నర్సంపేట



వడ బలిజ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులుగా మహాదేవుని జగదీష్ ఎన్నికైయ్యారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో వడ బలిజ సంఘం డివిజన్ సమావేశం నిర్వహించారు. నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షులుగా మహాదేవుని జగదీష్, గౌరవ అధ్యక్షులుగా శాన ఉమామహేశ్వర్, గుంపెల్లి మునీశ్వర్ సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పెనాల రమేష్, కార్యదర్శి కాపాటి నాగేందర్, కోశాధికారి మహాదేవుని స్రవంతి, సహాయ కార్యదర్శి యజ్ఞం రవీందర్, కార్యవర్గ సభ్యులుగా కోరారి లింగయ్య, గుంపెల్లి రవీందర్, బక్కర్ సంపత్, మహాదేవుని కిరణ్, బక్కెర కిషోర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకైయ్యారని తెలిపారు. అధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ ప్రభుత్వం వడ బలిజ కులస్తులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. తనకు ఈ పదవీ బాధ్యతను అప్పగించినందుకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బద్రి శ్రీనివాస్, చరణ్, రాజు, రాజేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మాస్ కాపీయింగ్ అరికట్టాలి : చింత జగదీష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పదవ తరగతి పరీక్షల్లో స్థానికంగా ఉన్న ఓ ప్రయివేట్ పాఠశాలలో బడా మాస్ కాపీయింగ్ జరుగుతుందని తక్షణమే అరికట్టి, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింత జగదీష్ డిమాండ్ చేశారు.డివిజన్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే ప్రక్రియలో భాగంగా కష్టపడి చదివి పరీక్షలు వ్రాస్తుంటే, మాస్ కాపీయింగ్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తును అధోగతి పాల్జేస్తున్నరని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా పెసరు విజయచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సంగెం

బీజేపీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.భారతీయ జనతా యువ మోర్చా సంగెం మండల అధ్యక్షులు అవనిగంటి సతీష్,పల్లారుగూడ గ్రామబూత్ అధ్యక్షులు బాదవత్ రాజన్ ఆధ్వర్యంలో మచ్చాపూర్ నుండి వంజరుపల్లి, పల్లార్గూడ మొండ్రాయి వరకు బైకుర్యాలీతో డీజే సప్పులతో టపాసులతో ఘనంగా బీజేపీ పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి కేక్‌కట్ చేసి శాలువాతో సన్మానం చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుట్టి కుమార స్వామి,వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ చౌకిధార్,మైనార్టీమోర్చ జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా, గొర్లకాపుర సంఘం కన్వీనర్ జక్క చేరాలు,మండల కోశాధికారి కూస కర్ణాకర్, ఓబీసీ మోర్చమండల అధ్యక్షుడు రంగరాజు కృష్ణ, మొండ్రాయి బూత్ అధ్యక్షులు దామెర్పుల సూరయ్య, సింగిరెడ్డి చంద్రశేఖర్, నార్లవాయి, ముమ్మిడివరం, గ్రామాల అధ్యక్షులు లక్క శ్రీనివాస్, సారయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



రెడ్‌స్టార్ యూత్ అధ్వర్యంలో 'బలగం' మూవీ ప్రదర్శన

నవతెలంగాణ-గార్ల



మనుషుల మధ్య చెదిరి పోతున్న అనుబంధాలు, ఆప్యాయతల గురించి చెప్పడమే కాకుండా..పాత రోజుల్ని గుర్తుకు తెస్తున్న సినిమా బలగం మూవీని మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో రెడ్ స్టార్ యూత్ కమిటీ అధ్వర్యంలో గ్రామ చౌరస్తాలో శనివారం రాత్రి సినిమాను ప్రదర్శించారు.ప్రస్తుత ఆధునిక యుగంలో స్మార్ట్ ఫోన్‌లు,కంప్యూటర్‌ల వినియోగంతో క్షణం తీరిక లేని ఉరుకుల పరుగుల జీవితంలో కుటుంబ బాంధవ్యాలు దెబ్బతింటున్న పరిస్థితి నెలకొంది.సామాజిక సంబంధాలను బలోపేతం చేసే విధంగా ఇప్పుడు అ పాత రోజుల్ని బలగం సినిమా ద్వారా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.పల్లె ప్రజల యదార్థ జీవన శైలిని, పల్లె అందాలను,తెలంగాణ సాంప్రదాయాలను,మనుషుల భావోద్వేగాలను కళ్లకు కట్టినట్లు చూపించిన ఈ సినిమాను చూసి ఆడవాళ్లు, మగ వాళ్లు అనే తేడా లేకుండా ఎమోషనల్‌కు గురైయ్యారు.మూవీని ప్రదర్శించిన రెడ్‌స్టార్ యూత్ కమిటీకి సర్పంచ్ నూనావత్ జ్యోతి నరసింహనాయక్, ఉప సర్పంచ్ సిహెచ్. ఎల్లయ్య, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యూత్, మహిళలు అభినందనలు తెలిపారు.

అలంకానిపేటలో...



నెక్కొండ రూరల్ : మండలంలోని అలంకానిపేట గ్రామంలో గ్రామ ప్రజలు తిలకించేందుకు శనివారం రాత్రి 'బలగం' సినిమా ప్రదర్శన చేపట్టారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు 2023-04 ఆధ్వర్యంలో సినిమా ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శన కార్యక్రమానికి సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ గ్రామస్తులతో కలిసి తిలకించి మాట్లాడుతూ బంధుత్వాల, అనురాగాల, ఆప్యాయతలను గుర్తుచేసేలా సినిమా తీయడం అభినందనీయమన్నారు. బలగం సినిమాలో కుటుంబ కథ చిత్రంగా, మానవత విలువలు, కుటుంబ విలువలు, బంధుత్వాలు, సంస్కృతి సాంప్రదాయాలనుఎన్నో పాత్రలను కళ్లకుకట్టినట్లు చూపించిన డైరెక్టర్ వేణుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మూవీ ప్రదర్శించినందుకు ఎంపిటిసి, సర్పంచులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర సాధనలో నరేంద్రది కీలక పాత్ర : బీజేపీ తూర్పు ఇంచార్జి కుసుమ సతీష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆలే నరేంద్ర కీలక పాత్ర పోషించారని బిజెపి వరంగల్ తూర్పు ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు అన్నారు. కేంద్ర మాజీ మంత్రి అలె నరేంద్ర వర్ధంతి వేడుకలను ఆదివారం కాశీబుగ్గలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్‌బాబు నరేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ జాతీయ భావాలు కలిగిన నరేంద్రను కుల సంఘం తరఫున సన్మానానికి ఆహ్వానిస్తే తాను జాతీయవాదినని సున్నితంగా తిరస్కరించిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, బైరి మురళీ కృష్ణ, బైరి శ్యాంసుందర్, కందిమల్ల మహేష్, కోమాకుల నాగరాజు, బైరి హరీష్, మాచర్ల దీన్ దయాల్, కోట సతీష్, కందుకూరి శ్రీనివాస్, మడిపల్లి నాగరాజు, క్రాంతి, విక్రమ్, సతీష్, రవి పాల్గొన్నారు.

పాలకుర్తి కాంగ్రెస్‌కు... ఇన్చార్జిని ప్రకటించాలి

పీసీసీ మాజీ కార్యదర్శి కృష్ణమూర్తి

నవతెలంగాణ-పాలకుర్తి


పాలకుర్తి కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జి లేకపోవడంతో కార్యకర్తలు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జిని వెంటనే ప్రకటించాలని పిసిసి మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ పాలకుర్తి కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జి లేకపోవడంతో కార్యకర్తలు మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తికి ఇన్చార్జిగా ఉన్న వ్యక్తి పాలకుర్తికి రానని స్పష్టం చేసినప్పటికీ కొంతమంది నాయకులు ఏకపక్ష ధోరణితో పాత ఇన్చార్జి వైపు చూస్తున్నారని తెలిపారు. మండల జిల్లా కమిటీలను రద్దు చేశామని పిసిసి అధ్యక్షుడు ప్రకటించినప్పటికీ పాలకుర్తిలో పాత వారే కొనసాగుతున్నారని కొత్తవారికి ఉత్సావంతులకు వారికి అవకాశం ఇవ్వాలన్నారు. పాలకుర్తి కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జిని నియమించడంతోపాటు పాలకుర్తి కాంగ్రెస్ నాయకత్వంలో మార్పులు,చేర్పులు తీసుకు వచ్చేందుకు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిసి విన్నవిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కోడూరి మురళీధర్ రెడ్డి, మండల కన్వీనర్ ఎండి సలీం. ఘనగాని రాజేందర్ గౌడ్, కూస భాస్కర్ రెడ్డి, పులి గణేష్ గౌడ్, గోనే దామోదర్ రెడ్డి, కళ్లెం పరుశురాములు, పెనుగొండ రమేష్ అనుముల మహేందర్ రెడ్డి, ఎడవెల్లి సోంమల్లయ్య. సంఘీ వెంకన్న, చారగొండ్ల సత్తయ్య, కమ్మగాని రామచంద్రం, కత్తుల బిక్షపతి, గుగులోతు రాములు నాయక్, గాదపాక శ్రీధర్ కేరిక శ్రీను, వీరమనేని శ్రీనివాస రావు, చెరుపెల్లి నాగమణి, గాదపాక ఎల్లయ్య, బుర్క ఎల్లయ్య, కడారి సోమయ్య, కోట మల్లయ్య, దయాకర్, యాకయ్య, పాల్గొన్నారు.

నవతెలంగాణ

ప్రపంచ గమనం

అమెరికాలో మాంద్యం!

- జెపీ మోర్గాన్ హెచ్చరిక



న్యూయార్క్ : ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ జెపీ మోర్గాన్ నివేదిక ప్రకారం రానున్న రోజుల్లో అమెరికా మార్కెట్ కుదుపులకు గురికాబోతున్నది. అది 25శాతందాకా పడిపోయే పరిస్థితి ఉంది. దానితో ప్రజలు మార్కెట్‌కు దూరంగా ఉంటారనీ, ద్రవ్యోల్బణం, ప్రపంచ ఆర్థిక పరిస్థితి మెరుగైనప్పటికీ ఈ సంవత్సరం ద్వితియార్థంలో అమెరికా ఆర్థిక మాంద్యంలో ప్రవేశించే అవకాశం ఉందని జెపీ మోర్గాన్ నివేదిక పేర్కొంది.అమెరికా ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న సంక్షోభం ఈమధ్య కాలంలో జరిగిన సిలికాన్ వ్యాలీ బ్యాంకు పతనంలో ప్రతిబింబించింది. ఈ ఆర్థిక సంక్షోభం మాంద్యంగా మారే అవకాశం ఉన్నదని జెపీ మోర్గాన్ చేజ్ సీఈఓ జామీ డిమోన్ అన్నారు. మార్చిలో సిలికాన్ వ్యాలీ బ్యాంకు, సిగ్నేచర్ బ్యాంకు పతనమైన తరువాత ప్రజలు బ్యాంకుల నుంచి పెద్ద ఎత్తున తమ డిపాజిట్లను ఉపసంహరించుకోవటం జరిగింది. అటువంటి స్థితిలో పతనావస్థలోవున్న ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకులో 30బిలియన్ డాలర్ల డిపాజిట్లను ప్రముఖ అమెరికన్ బ్యాంకులు వేశాయి. అదే జరగకపోతే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు అమెరికాలో పతనమయిన మూడవ బ్యాంకు అయివుండేది. అలా అమెరికాలో మొదలయిన బ్యాంకుల పతనం ఐరోపాకు పాకింది. స్విట్జర్లాండ్ కు చెందిన క్రెడిట్ సూస్సేలో ఏర్పడిన సంక్షోభం ఆ దేశ కేంద్ర బ్యాంకు ప్రమేయంతో దాని ప్రత్యర్థి బ్యాంకుగావున్న యుబిఎస్ కైవసం చేసుకోవటంతో సమసిపోయింది.

తైవాన్ చుట్టూ చైనా సైనిక విన్యాసాలు



బీజింగ్ : "తీవ్ర హెచ్చరిక" ఆపరేషన్ పేరుతో తైవాన్ ద్వీపాన్ని చుట్టుముట్టి చైనా సైనిక విన్యాసాలను నిర్వహించింది. తైవాన్ అధ్యక్షురాలు, సై ఇంగ్ వెన్ అమెరికా పర్యటనను ముగించుకుని రాగానే 71 చైనా యుద్ధ విమానాలు, తొమ్మిది యుద్ధ నౌకలు తైవాన్ జలసంధి పరిధిని దాటాయి. తైవాన్‌ను చైనా తన భూభాగంగా పేర్కొంటున్నది. చైనా, తైవాన్‌ల విలీనం అనివార్యంగా జరగాలని చైనా అధ్యక్షులు జిన్ పింగ్ ప్రకటించారు. తైవాన్ అధ్యక్షులు అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థి తో సమావేశం అయినందుకు ప్రతిగా చైనా తైవాన్ చుట్టూ సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది.

ఉక్రెయిన్ ప్రతిదాడి రష్యాకు అనుకూలం

- చెచెన్ నాయకులు రమజాన్ కడీరోవ్

చెచెన్ : రష్యాపై అమెరికా, నాటో దేశాల అండతో ఉక్రెయిన్ చేయనున్న వసంతకాల సైనిక దాడి రష్యాకు అనుకూలంగా మారుతుందని చెచెన్ రిపబ్లిక్ అధ్యక్షులు రమజాన్ కడీరోవ్ అన్నాడు. రష్యాపైన దాడిచేసి తన చేజారిన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఉక్రెయిన్ చేసిన పథక రచనకు చెందిన సమాచారం శుక్రవారం బహిర్గతమైన నేపథ్యంలో అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు ఎటువంటి పర్యవసానాలు ఉంటాయనే చర్చ జరుగుతోంది. ఆ చర్చలో భాగంగానే చెచెన్ రిపబ్లిక్ అధ్యక్షుడు రమజాన్ కడీరోవ్ స్పందించాడు.రానున్న రోజుల్లో రష్యాపైన దాడిచేసి గెలవాలనే ఉక్రెయిన్ ఊహ హాస్యాస్పదంగా ఉందని ఆయన తన టెలిగ్రాం పోస్టులో పేర్కొన్నారు. 'వ్యక్తిగతంగా నేను దాన్ని ఆహ్వానిస్తున్నాను. ఒక ప్రతిదాడి విజయవంతం అవ్వాలంటే పెద్ద ఎత్తున వనరులు అవసరం. అటువంటి సైనిక చర్య పర్యవసానంగా ప్రాణ నష్టం కూడా చాలా ఎక్కువ. అదేసమయంలో రష్యా రక్షిత స్థానాల నుంచి ఉక్రెయిన్ దాడిని ఎదుర్కునే వీలు ఉంటుంది' అని పేర్కొన్నారు. ఉక్రెయిన్ జిత్తులను పసిగట్టి తన ఎత్తుగడలకు పదునుపెట్టే నేర్పు రష్యాకు ఉందని నొక్కిచెప్పారు. రక్షత స్థానాల నుండి ఉక్రెయిన్ దాడిని ఎదుర్కోవటానికి అవసరమైన వనరుల పరిమాణం కూడా తక్కువగా ఉంటుందని ఆయన తన టెలిగ్రాం సందేశంలో రాశాడు. ఇదిలా ఉండగా ఏప్రిల్-మే నెలల్లో ఉక్రెయిన్ రష్యా మీద ప్రతిదాడి చేయబోతు న్నదని అమెరికా విదేశాంగ కార్యదర్శి, ఆంటోనీ బ్లింకెన్ సూచనప్రాయం గా చెప్పారు. అది ఏకకాలంలో అనేక వైపులనుంచి మొదలవుతుందని ఉక్రెయిన్ రక్షణ మంత్రి అలెక్సీ రెజ్నికోవ్ ప్రకటించారు. రాబోయే ఏడు నెలల్లో ఉక్రెయిన్ క్రిమియాను కైవసం చేసుకుంటుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సలహాదారు మైకేల్ పొడోలియాక్ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. అయితే ఇది అంత తేలికైన వ్యవహారం కాదని అమెరికా సాయిధ దళాల జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాప్ చైర్మన్ మార్క్ మిల్లే అన్నారు. అయితే రష్యా సైన్యం ఉక్రెయిన్, నాటో దేశాలతోపాటు అమెరికా సైనిక దళాల కదలికలను నిరంతరం పసిగడుతూనే ఉన్నదని రష్యా అధికార ప్రతినిధి, డిమిత్రీ పెస్కోవ్ ప్రకటించారు.

దేశవ్యాప్తంగా ఒకే రోజున 50 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ప్రారంభించిన ఓలా

నవతెలంగాణ - వరంగల్ : భారతదేశంలో అతిపెద్ద ఈవీ (EV) కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ దేశవ్యాప్తంగా ఒకే రోజున 50 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ప్రారంభించింది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఈ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ వినియోగదారులకు వాహనాలు, తన సేవలను మరింత అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు, భారతదేశం వ్యాప్తంగా అంతటా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లను (ECs) ప్రారంభించేందుకు ఉత్సాహాన్ని చూపిస్తోంది. హన్మకొండ రాయపుర పరిధి హన్మకొండ రోడ్‌లో కొత్త ఓలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించి వరంగల్‌లో కంపెనీ తన D2C అడుగుజాడను ఫుట్‌ప్రింట్‌ను విస్తరించామని ప్రకటించింది.

శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో డ్యురియన్ రెండవ స్టోర్ ప్రారంభం

నవతెలంగాణ - హైదరాబాద్ : హైదరాబాద్ నగరవాసుల నుంచి ప్రోత్సాహపూరకమైన స్పందన అందుకున్న తరువాత, భారతదేశంలో సుప్రసిద్ధ లైఫ్‌స్టైల్ ఫర్నిషింగ్ బ్రాండ్ డ్యురియన్ ఫర్నిచర్, నగరంలో తమ రెండవ స్టోర్‌ను శరత్ సిటీ క్యాపిటల్ మాల్ వద్ద 02 ఏప్రిల్ 2023న ప్రారంభించింది. వేసవి ప్రారంభమైన వేళ ఇది ప్రారంభం కావడం విశేషం. ఈ విస్తారమైన స్టోర్ 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో హైదరాబాద్‌లోని అతి పెద్ద షాపింగ్ కేంద్రాలలో ఒకటైన శరత్ సిటీ క్యాపిటల్ మాల్ వద్ద ఉంది. ఇది అత్యున్నత నాణ్యత కలిగిన విలాసవంతమైన ఫర్నిచర్ వస్తువులను ప్రదర్శిస్తుంది.

7వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న వండర్‌లా హైదరాబాద్

నవతెలంగాణ - హైదరాబాద్: భారతదేశంలో సుప్రసిద్ధ అమ్యూజ్‌మెంట్ పార్క్ చైన్, వండర్‌లా హాలీడేస్ లిమిటెడ్, తమ హైదరాబాద్ పార్క్ ఏడవ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ప్రత్యేక ఆఫర్లను అందిస్తుంది. ఏప్రిల్ నెలలో పుట్టిన రోజు జరుపుకుంటున్న సందర్శకులు వార్షికోత్సవ ఆఫర్ 'ఒకటి కొంటే ఒకటి ఉచితంగా పొందండి' ఆఫర్‌ను వండర్‌లా హైదరాబాద్‌ను తమ స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించిన వేళ పొందవచ్చు. ఈ ఆఫర్ 30 ఏప్రిల్ 2023 వరకూ అందుబాటులో ఉంటుంది." ఏడు సంవత్సరాలను పూర్తి చేసుకోవడమనేది మాకు ఓ మైలురాయి మరియు మా ఎక్స్‌టెండెడ్ ఫ్యామిలీతో దీనిని వేడుక చేస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నాము. నిరంతరమూ తమ మద్దతు, ప్రేమను చూపుతున్న మా సందర్శకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. రాబోయే సంవత్సరాలలో సంయుక్తంగా మరిన్ని నూతన శిఖరాలను చేరగలమని ఆశిస్తున్నాము" అని అరుణ్ కె చిట్టిలాపిళ్లి, మేనేజింగ్ డైరెక్టర్-వండర్‌లా హాలీడేస్ లిమిటెడ్ అన్నారు.

భారత ప్రజల్లో రోగనిరోధక శక్తి తక్కువ

- అందుకే వేగంగా కరోనా కొత్త వేరియంట్ల వ్యాప్తి
- డబ్ల్యూహెచ్ఓ రీజినల్ డైరెక్టర్ సింగ్



న్యూఢిల్లీ : భారత ప్రజల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్లనే కొత్త కోవిడ్ వేరియంట్లు వ్యాప్తి చెందుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ రీజినల్ డైరెక్టర్ (ఆగ్నేయాసియా) డాక్టర్ పూనమ్ క్షేత్రపాల్ సింగ్ అభిప్రాయపడ్డారు. వీటికి అడ్డుకట్ట వేయాలంటే వ్యాధులపై నిఘా వేసి ఉంచడం, ప్రజలకు అధిక సంఖ్యలో వ్యాక్సిన్లు ఇవ్వడం వంటి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రజలందరూ బూస్టర్ డోసు వేసుకోవాలనీ, కోవిడ్ నిబంధనలు పాటించాలని కోరారు. పలు దేశాల్లో ఇన్‌ఫెక్షన్లు పెరుగుతున్నప్పటికీ ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య పెద్దగా ఉండటం లేదని చెప్పారు. వైరస్ కారణంగా కొత్త వేరియంట్లు పుట్టుకొస్తున్నాయనీ, పరిస్థితి గతంలో మాదిరిగా ఉండదని తెలిపారు. అయినప్పటికీ ప్రమాదాన్ని తక్కువగా అంచనా వేయకూడదని హెచ్చరించారు. కోవిడ్, ఇతర శ్వాసకోశ వ్యాధుల నివారణకు దీర్ఘకాలిక చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. పిల్లలపై ఇన్‌ఫెక్షన్ ప్రభావం పెద్దగా ఉండదని చెప్పారు. వీరికి వ్యాక్సిన్ అందించే విషయంపై ఆయా దేశాలు నిర్ణయం తీసుకోవాలన్నారు. దేశంలో ప్రస్తుతం కోవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. 2022 ప్రారంభంలో వచ్చిన కోవిడ్ వేరియంట్ ఒమిక్రాన్ సమయంలో నమోదైన కేసుల సంఖ్యకు సమానంగా ప్రస్తుతం వస్తున్నాయి. దేశంలో శనివారం కొత్తగా 6,155 కేసులు వెలుగు చూశాయి. యాక్టివ్ కేసుల సంఖ్య 31,194కు చేరిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాది సెప్టెంబర్ 16 తర్వాత రోజువారీ కేసుల సంఖ్య ఆరు వేలు దాటింది. కోవిడ్ బారిన పడి శనివారం 14 మంది చనిపోయారు. వీరిలో మహారాష్ట్రలో ముగ్గురు, కర్నాటక, రాజస్థాన్‌లో ఇద్దరు చొప్పున, ఢిల్లీ, హర్యానా, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకాశ్మీర్, పంజాబ్, కేరళలో ఒక్కొక్కరు ఉన్నారు.

ఎన్డీటీవీ బోర్డుకు అమన్‌కుమార్ రాజీనామా

న్యూఢిల్లీ : న్యూఢిల్లీ టెలివిజన్ లిమిటెడ్ (ఎన్డీటీవీ లిమిటెడ్) బోర్డుకు అదానీ గ్రూపు కార్పొరేటు బ్రాండ్ కస్టోడియన్, కార్పొరేటు వ్యవహారాల అధిపతి అమన్ కుమార్ సింగ్ రాజీనామా చేశారు. అమన్ కుమార్ ఛత్తీస్‌గఢ్‌లో అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. గతవారం స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో ఎన్డీటీవీ ఈ విషయాన్ని వెల్లడించింది. కంపెనీ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పదవి నుంచి అమన్ కుమార్ రాజీనామా చేసినట్టు పేర్కొన్నది. ఏప్రిల్ 1 నుంచి ఆయన రాజీనామా వర్తిస్తుందని వివరించింది. ఇతర అంశాల్లో నిమగ్నమై ఉన్నందున అమన్‌కుమార్ ఈ రాజీనామా చేసినట్టు పేర్కొన్నది.

అమన్ కుమార్ మాజీ ఐఆర్ఎస్ (ఇండియన్ రెవెన్యూ సర్వీస్) ఆఫీసర్. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వమున్న సమయంలో అప్పటి సీఎం రమణ్ సింగ్ ప్రభుత్వంలో అమన్ కుమార్ ఒక శక్తివంతమైన ఉన్నతాధికారిగా ఉన్నారు. సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీగా కూడా పని చేశారు. అయితే, సర్వీసును వదులుకున్న ఆయన ఐఆర్ఎస్‌కు రాజీనామా చేసి గతేడాది నవంబర్‌లో అదానీ గ్రూపులో చేరారు. అదానీ గ్రూపు కార్పొరేటు బ్రాండ్ కస్టోడియన్, కార్పొరేటు వ్యవహారాల పదవిలో ఆయన ఉన్నారు. అయితే, ఎన్డీటీవీని అదానీ అధీనంలోకి ఎప్పుడైతే వెళ్లిందో అమన్ సింగ్ న్యూస్ బ్రాడ్‌కాస్టర్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా నియమితులయ్యారు. అయితే, ఆస్తుల అవకతవకల కేసులో ఛత్తీస్‌గఢ్ ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) 2020 ఫిబ్రవరిలో అమన్ సింగ్‌తో పాటు ఆయన భార్య యాస్మిన్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దీనిని హైకోర్టు రద్దు చేసినప్పటికీ.. సుప్రీంకోర్టు సమర్థించడంతో ఈఓడబ్ల్యూ ముందు అమన్ మార్చి 6న హాజరయ్యారు. దీంతో అమన్ సింగ్ ఎన్డీటీవీ బోర్డు నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

చరిత్రను తిరగరాయడం ఆపాలి

- ఇది విద్యారంగం పునాదినే దెబ్బతీస్తోంది :ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యాంశాల తొలగింపును ఖండించిన ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ సవరణలతో చరిత్రను తిరగరాయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ఎస్ఎఫ్ఐ ఖండించింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీపీ. సానూ, మయూక్ బిస్వాశ్ ప్రకటన విడుదల చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ చరిత్ర సిలబస్‌లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చరిత్ర పాఠ్యపుస్తకం "ఇండియన్ హిస్టరీ పార్ట్-2కు సంబంధించిన థీమ్స్" నుంచి మొఘల్ కోర్టులకు సంబంధించిన అధ్యాయాలు, అంశాలను తొలగించడం పట్ల తాము తీవ్ర ఆందోళన చెందుతున్నామని పేర్కొన్నారు. రాజకీయ ఎజెండాకు సరిపోయేలా చరిత్రను తిరగరాసే ఆర్ఎస్ఎస్ ప్రయత్నం విద్య, లౌకికవాదం, ప్రజాస్వామ్యం సూత్రాలను ఉల్లంఘించడమేనని విమర్శించారు.

విద్య ఉద్దేశ్యం తటస్థ, నిష్పాక్షిక దృక్పథాన్ని అందించడమేననీ, అంతేతప్ప ప్రచారాన్ని ప్రోత్సహించడం కాదని పేర్కొన్నారు. తమ ప్రయోజనాలకు అనుగుణంగా చరిత్రను తారుమారు చేస్తూ, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విద్యారంగం పునాదినే దెబ్బతీస్తోందని విమర్శించారు. విద్యపై రాజకీయ ప్రభావం లేకుండా ఉండాలనీ, విమర్శనాత్మక, హేతుబద్ధ ఆలోచనలను ప్రోత్సహించాలని ఎస్ఎఫ్ఐ గట్టిగా విశ్వసిస్తున్నదని పేర్కొన్నారు. ఈ సవరణలకు వ్యతిరేకంగా నిలబడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలకు ఎస్ఎఫ్ఐ సంఘీభావంగా నిలుస్తుందనీ, విద్యా వ్యవస్థ సమగ్రతను కాపాడుకోవడానికి ఐక్య పోరాటానికి పిలుపునిస్తామని తెలిపారు. ఈ మార్పులను తిప్పికొట్టడానికి, విద్యా సమగ్రత, మేధో



స్వేచ్ఛ సూత్రాలను సమర్థించడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ది కోసం చరిత్రను తిరగరాసే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. నిజమైన ప్రజాస్వామ్య నిష్పాక్షిక విద్యా వ్యవస్థను రూపొందించడానికి కృషిచేస్తామని పేర్కొన్నారు.

దేశంలోని పులులు 3,167

- టైగర్ రిజర్వ్ నివేదికను విడుదల చేసిన ప్రధాని మోడీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



దేశంలో 3,167 పులులున్నాయనీ, వాటి సంఖ్య పెరిగిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ప్రాజెక్ట్ టైగర్ 50వ వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం మైసూరులోని మైసూరు విశ్వవిద్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ 'దేశంలో టైగర్ రిజర్వ్ సారాంశ నివేదిక'ను విడుదల చేశారు. 'గణాంకాల ప్రకారం 2006లో 1,411 పులులు, 2010లో 1,706 పులులు, 2014లో 2,226 పులులు, 2018లో 2,967 పులులు, 2018లో 2,967 పులులుండేవి. నాలుగేండ్లలో 200 పెరిగాయి. 2022 నాటికి ఆ సంఖ్య 3,167 పులులకు పెరిగింది' అని చెప్పారు. నాలుగేండ్లలో ఈ సంఖ్య 6.74 శాతం పెరిగిందన్నారు. 2006తో పోల్చినపుడు ప్రస్తుతం పులుల సంఖ్య 124.45 శాతం పెరిగిందని తెలిపారు. మన దేశంలో పులులు, సింహాల సంరక్షణ కోసం పటిష్టమైన విధానాలను అమలు చేస్తున్నామన్నారు. సింహాల సంఖ్య 29 శాతం పెరిగిందని చెప్పారు. దేశవ్యాప్తంగా చిరుత పులుల సంఖ్య 63 శాతం పెరిగిందన్నారు. 2014లో 7,910 చిరుతపులులు ఉండేవనీ, 2018లో 12,852కు వీటి సంఖ్య చేరిందని తెలిపారు. చీతాలు అంతరించిపోకుండా కాపాడటం కోసం 2022లో విదేశాల నుంచి మన దేశానికి చీతాలను తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ట్రాన్స్‌కాంటినెంటల్ ట్రాన్స్‌లోకేషన్ జరగడం ప్రపంచంలోనే మొట్టమొదటిసారి అని తెలిపారు. వన్యప్రాణులు అభివృద్ధి చెందాలంటే, పర్యావరణ వ్యవస్థలు అభివృద్ధి చెందడం చాలా ముఖ్యం, ఇది మన దేశంలో జరుగుతోందని మోడీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన అమృత కాలంలో పులుల సంఖ్య పెరుగుదలపై విజన్ డాక్యుమెంట్‌ను మోడీ విడుదల చేశారు. రూ.50 స్మారక నాణేన్ని, భారత దేశంలో పులుల అభయారణ్యాల మదింపు నివేదికను కూడా విడుదల చేశారు. పులులు, చిరుతలు, సింహాలు, మంచు చిరుతలు, ప్యూమాలు, జాగ్వార్ల వంటి ఏడు రకాల బిగ్ కేట్స్ సంరక్షణ కోసం అంతర్జాతీయ బిగ్ కేట్ అలయెన్స్‌ను మోడీ ప్రారంభించారు. ఈ కూటమిలో దాదాపు 97 దేశాలున్నాయి. వాతావరణ మార్పులతో సహా అనేక రకాల ముప్పుల వల్ల ఈ జంతువులు అంతరించిపోకుండా నిరోధించడంపై ఈ కూటమి దృష్టిసారించి పనిచేస్తుంది. ఈ జంతువుల సంరక్షణకు ఆచరించదగిన చర్యలను నిర్ణయిస్తుంది. నిధులను కూడా సమకూర్చుతుంది.

రైల్వేలో ఖాళీగా 3.5 లక్షల పోస్టులు

న్యూఢిల్లీ : రైల్వేలో మూడున్నర లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పోస్టులున్నాయి. మార్చి 31 నాటికి దేశంలోని 18 జోన్లలో భర్తీ చేయాల్సిన పోస్టుల సంఖ్యను రైల్వే వెల్లడించింది. నాన్ గెజిటెడ్ పోస్టుల్లో ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, క్లర్కులు, స్టేషన్ మాస్టర్లు, టికెట్ కలెక్టర్ల పోస్టులుంటాయి.

ఖాళీగా ఉన్న పోస్టుల్లో 2,885 గెజిటెడ్ పోస్టులు కాగా మిగిలినవి నాన్ గెజిటెడ్ పోస్టులు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ తరగతులకు చెందిన 18,670 బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. ఈ సంవత్సరం జనవరి 1 నాటికి 6,112 ఎస్సీ, 5,113 ఎస్టీ, 7,427 ఓబీసీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఖాళీగా ఉన్న గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పోస్టుల్లో అత్యధికంగా 38,754 పోస్టులు ఉత్తర రైల్వేకు చెందినవి. 36,476 పోస్టులు పశ్చిమ రైల్వేకు, 30,141 పోస్టులు తూర్పు రైల్వేకు, 28,650 పోస్టులు సెంట్రల్ రైల్వేకు చెందినవి. మూడేండ్లలో రైల్వేలో 1,41,886 మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీని ప్రయత్నాలు జరుగుతున్నాయని రైల్వే అధికారి ఒకరు తెలిపారు. 1.03,769 పే లెవల్-1 పోస్టుల (గ్రూప్ డి) భర్తీకి నోటిఫికేషన్ జారీ అయిందని చెప్పారు. గ్రూప్ ఎ పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు యూపీఎస్‌సీకి ఇండెంట్ పెట్టామని ఆయన తెలిపారు.

లక్ష్యానికి దూరంగా ప్రధాని జన్ ఆరోగ్య యోజన

పేదలకు ఉపయోగంగా లేని పథకం



న్యూఢిల్లీ : ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ఆరోగ్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2018 సెప్టెంబరులో ప్రారంభించిన ప్రధాని జన్ ఆరోగ్య యోజన (పీఎం-జేఏవై) లక్ష్యానికి దూరంగా నిలిచింది. ఆయుష్మాన్ భారత్ కింద దీనిని ప్రారంభించారు. యాభై కోట్ల మంది లబ్దిదారులకు ఐదు లక్షల రూపాయల వరకూ ఆరోగ్య బీమా సౌకర్యాన్ని వర్తింపజేయాలని నిర్దేశించుకున్నారు. అయితే బలహీన వర్గాల వారు ఈ పథకాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారని లాన్సెట్ రీజనల్ హెల్త్‌లో ప్రచురితమైన నివేదిక ఎత్తిచూపింది. 2018-2022 మధ్యకాలానికి సంబంధించి దీనిని రూపొందించారు. దీని ప్రకారం... ఈ పథకం విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. పథకం గురించి తెలిసి కూడా నమోదు చేసుకున్న వారి సంఖ్య చాలా తక్కువ. అంటే బలహీన వర్గాల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రారంభించిన ఈ పథకం దానిని చేరుకోవడంలో విఫలమైంది.

షెడ్యూల్డ్ కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు, ముస్లింలతో పాటు పిల్లలు, వృద్ధులు ఉన్న పేద కుటుంబాల వారు తమ కుటుంబ ఖర్చులో 10 శాతానికి పైగా వైద్య సేవల కోసం వినియోగిస్తున్నారు. పట్టణ ప్రాంతాలు, అభివృద్ధి చెందిన ధనిక రాష్ట్రాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలు, పేద రాష్ట్రాల్లో ఈ వ్యయం అధికంగా ఉంటోంది. పీఎంజేఏవై కింద అందించే సేవల విషయంలో అసమానతలు కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నాయి. వైద్య సేవలు అందించే ఆస్పత్రులు, వైద్య పరికరాలు, మందులకు సంబంధించి సరైన సమాచారం లేదు. పెద్దగా అవసరం లేని రాష్ట్రాలకు సేవలు బాగా అందుతుంటే బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, అసోం వంటి వెనుకబడిన రాష్ట్రాలలో పేదలకు ఈ పథకం పెద్దగా అందుబాటులో లేకుండా పోయింది. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన జిల్లాలకు చెందిన లబ్దిదారులను అతి తక్కువ సంఖ్యలో గుర్తిస్తున్నారు. జార్ఖండ్, ఒడిసా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో ఇలాంటి ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. పురుషులు, మహిళలు సమానంగానే ఈ పథకంలో పేర్లు నమోదు చేసుకుంటున్నప్పటికీ లబ్దిదారుల్లో పురుషులే ఎక్కువగా ఉంటున్నారు. ఈ పథకానికి ఎస్సీ, ఎస్టీలే ఎక్కువగా అర్హులు. అయితే వీరి సంఖ్యలో గణాంకాలు అందుబాటులో లేవు. అయితే పథకం ప్రారంభించినప్పటి నుంచీ ప్రయివేటు ఆస్పత్రుల్లో చేరుతున్న వారిలో ఎస్సీ, ఎస్టీలు వరుసగా వారి జనాభాలో ఐదు శాతం, రెండు శాతం మాత్రమే ఉంటున్నారు. దీనిని బట్టి ఈ పథకం వారికి ఏ మాత్రం ప్రయోజనకరంగా లేదన్న విషయం అర్థమవుతోంది. పీఎంజేఏవైలో ఎన్ని మార్పులు చేసినప్పటికీ అది ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోతోంది.

సౌదీ-ఇరాన్ ఒప్పందం

- కంగుతిన్న అమెరికా!



బీజింగ్ : అనేక ఏండ్లపాటు బద్ధ శత్రువులుగావున్న సౌదీ అరేబియా-ఇరాన్ దేశాలు చైనా మధ్యవర్తిత్వంతో బీజింగ్‌లో సమావేశమై దౌత్య సంబంధాలు పునరుద్ధరించుకోవాలని నిర్ణయించాయి. ఈ పరిణామంతో అమెరికా కంగుతున్నదని ప్రముఖ అమెరికన్ పత్రిక వాల్ స్ట్రీట్ జర్నల్ రాసింది. ఇదే విషయాన్ని అమెరికన్ ఇంటెలిజెన్స్ సంస్థ సీఐఏ డైరెక్టర్ విలియం బర్న్స్ సౌదీ అధికారులకు చెప్పారు. సౌదీ అరేబియా, ఇరాన్ సంబంధాల సాధారణీకరణ మధ్యప్రాచ్యంలో అమెరికా కుటిల నీతికి చావుదెబ్బవంటిది. ఇస్లామిక్ దేశాల మధ్యగల విబేధాలను, విద్వేషాలను పెంచుతూ, యుద్ధాలను ప్రోత్సహిస్తూ తన ఆయుధ వ్యాపారాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్న అమెరికాకు ఇది మింగుడుపడని పరిణామం.చైనా రాజధాని బీజింగ్ లో ఇరాన్, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులు గురువారం సమావేశమై తాజా చొరవకు చెందిన అనేక విషయాలను చర్చించారు. ఇరు దేశాలలో దౌత్య కార్యాలయాలను తిరిగి ప్రారంభించాలనీ, రాయబారులను నియమించాలనే కాకుండా ఇరాన్ అధ్యక్షులు ఇబ్రాహిమ్ రైసీ సౌదీ అరేబియాని సందర్శించే విషయాన్ని కూడా వారు చర్చించారు. అనేక ఏండ్లపాటు ప్రాంతీయ శత్రువులుగా కొనసాగిన ఇరాన్, సౌదీ అరేబియా చైనా మధ్యవర్తిత్వంతో మార్చి 10వ తేదీనాడు ఒక ఒప్పందానికి వచ్చాయి. ఆ ఒప్పందంలో భాగంగానే 2016వ సంవత్సరంలో ఉపసంహరించుకున్న దౌత్య సంబంధాలను తిరిగి పునరుద్ధరించాలనే నిర్ణయం జరిగింది. చైనా కృషితో జరిగిన ఈ దౌత్య విజయం మధ్యప్రాచ్య భౌగోళిక రాజకీయాలలో పెను మార్పులను తీసుకుని వస్తుందనటంలో సందేహం లేదు. ఈ ఒప్పందం తరువాత సౌదీ అరేబియా, ఇరాన్ దౌత్యవేత్తలు యెమెన్‌లో వేలాది ప్రజల మరణాలకు కారణమైన యుద్ధాన్ని ఆపటానికి అనేకసార్లు చర్చలు జరిపారు. అలాగే ఇరాన్ యుఏఈతో సంబంధాలను పునరుద్ధరించుకోవటానికి ప్రయత్నాలను ప్రారంభించింది. సౌదీ అరేబియా కూడా సిరియాతో సంబంధాలను పునరుద్ధరించుకోవటానికి అధ్యక్షులు అస్సద్ ను తమ దేశాన్ని సందర్శించవలసిందిగా కోరనున్నది.

తమిళ్‌తో పాటు ప్రాంతీయ భాషలనూ చేర్చాలి



చెన్నై: సీఆర్‌పీఎఫ్ నియామక పరీక్షను ప్రాంతీయ భాషల్లోనూ నిర్వహించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ విషయంలో తమిళనాడు సీఎం సైతం ఇదే మాటను వినిపించారు. తమిళంతో పాటు ఇతర ప్రాంతీయ భాషల్లో ఈ పరీక్షను నిర్వహించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఈ విషయంలో అమిత్ షా తక్షణ జోక్యాన్ని స్టాలిన్ కోరారు. సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుళ్ల నియామకం పరీక్షను కేవలం హిందీ, ఇంగ్లీషు భాషల్లో నిర్వహించాలన్న సీఆర్‌పీఎఫ్ నిర్ణయాన్ని స్టాలిన్ ఈ సందర్భంగా తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రాంతీయ భాషల్లోనూ ఈ పరీక్షను నిర్వహించడం వల్ల హిందీ మాట్లాడని ప్రాంతాలకు చెందిన యువతకు పారామిలటరీ దళాల్లో సేవ చేసే అవకాశం సమానంగా లభిస్తుందని లేఖలో వివరించారు. హిందీ భాషలో పరీక్షను నిర్వహించాలన్న నిర్ణయం ఏకపక్షం, వివక్షాపూరితమైనదని పేర్కొన్నారు. మొత్తం 9212 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసేందుకు సీఆర్‌పీఎఫ్ ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే.

గుజరాత్ అమూల్‌కు షాక్

బెంగళూరు : గుజరాత్‌కు చెందిన అమూల్ సంస్థకు కర్నాటకలో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. కర్నాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్) ఆధ్వర్యంలోని నందిని పాలను మాత్రమే వినియోగిస్తామని బృహత్ బెంగళూరు హెూటళ్ల అసోసియేషన్ నిర్ణయించింది. రాష్ట్ర పాడి రైతులకు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నది. బెంగళూరు డైరీ మార్కెట్‌లోకి అమూల్ ప్రవేశంపై కర్నాటకలో రాజకీయంగానూ దుమారం రేగింది. ఈ విషయంలో రాష్ట్రంలో అధికార బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. దీనిపై బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్, జేడీ(ఎస్)ల మధ్య మాటల యుద్ధమే జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాజకీయ పార్టీలే కాకుండా కన్నడ సంఘాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్నాటకలో 'పాల' రాజకీయం కూడా ప్రభావాన్ని చూపుతుందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు. ఇప్పటికే అధికార బీజేపీపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న కన్నడ ఓటరుకు.. రాష్ట్రంలోని పాడి రైతుల ప్రయోజనాలను పక్కన బెట్టి గుజరాత్‌కు చెందిన అమూల్‌కు కర్నాటక సర్కారు అవకాశం కల్పించడం ఆగ్రహం తెప్పించే విషయమంటున్నారు.

60 లక్షల రూపాయల బహుమతితో ఐపీఎల్ వేడులకు ఆహ్వానం..

నవతెలంగాణ - హైదరాబాద్ : నెంబర్ 1 గేమింగ్ ప్లాట్‌ఫామ్, పరిమ్యాచ్ తమ ఉత్పత్తి శ్రేణిని క్రికెట్ నేపథ్యం జోడింపుతో శక్తివంతం చేసింది. ఐపీఎల్‌యాక్షన్‌లో ఆటగాళ్లను తీసుకువెళ్లే రీతిలో తీర్చిదిద్దడం వల్ల అక్కడ వారు పోటీపడటం, అద్భుతమైన రివార్డులను అందుకోవడం మరియు 60 లక్షల రూపాయల వరకూ బహుమతులు గెలుచుకోవడం చేయవచ్చు. నూతన క్రీడలను, మార్కెట్‌లు, స్ట్రీమ్స్‌ను అన్వేషించడం వల్ల వినియోగదారులు ఉచిత బెట్స్, ఉచిత స్పిన్స్, అవతార్స్ మరియు మరెన్నో అందుకోవచ్చు. ఈ ఎక్స్‌క్లూజివ్ గేమిఫికేషన్ ప్రయోజనం పొందాలంటే కావాల్సింది ఐపీఎల్ పట్ల అభిరుచి మాత్రమే! ఐపీఎల్ సీజన్ అంతటా నాలుగు టోర్నమెంట్లను షెడ్యూల్ చేశారు. ఇవి ప్రతి ఒక్కటీ 2000 రివార్డులను అందిస్తాయి. వీటిలో మొత్తం 2లక్షల రూపాయల ఉచిత బోనస్ ఉంటుంది.

ఇండియా స్లీప్ స్కోర్ కార్డ్ సర్వేలో ఆసక్తికరమైన విషయాలు..

నవతెలంగాణ - హైదరాబాద్ : భారతీయులు నిద్ర నాణ్యత యొక్క ప్రాముఖ్యతను ఎలా గ్రహిస్తారో అంచనా వేయడానికి, భారతదేశంలోని ప్రముఖ మ్యాట్రెస్ బ్రాండ్, సెంచురీ మ్యాట్రెస్ వరల్డ్ స్లీప్ డే సందర్భంగా సమగ్ర సర్వేను నిర్వహించింది. 2023 ప్రపంచ నిద్ర దినోత్సవం యొక్క ఉద్దేశ్యం 'ఆరోగ్యానికి నిద్ర చాలా అవసరం'. 70% మంది వివాహితులు/జంటలు తమ భాగస్వామి గురక వలన బాధపడుతున్నారని సర్వే వెల్లడించింది. ఇండియా యొక్క స్లీప్ స్కోర్ కార్డ్ సర్వే ప్రకారం, 10 జంటలలో 7 జంటలు గురక కారణంగా ఒకే రాత్రి నిద్ర సైకిల్‌లో కనీసం ఒక్కసారైనా తమ భాగస్వాములను నిద్రలేపినట్లు తెలిపారు. 10 జంటలలో 7 మంది తమ భాగస్వామి యొక్క గురకను కూడా రికార్డ్ చేశారు మరియు 32% వివాహిత జంటలు తమ భాగస్వామి గురక మోటారు సైకిల్ శబ్దాన్ని పోలి ఉంటుందని భావిస్తున్నారు.

'వ్యాపారి దివస్' తాజా ఎడిషన్‌ను ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్

నవతెలంగాణ - కరీంనగర్: భారతదేశంలోని స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బి ప్లాట్‌ఫారమ్‌గా అయిన ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్, తన సభ్యులకు పొదుపు మరియు లాభాలను వేగవంతం చేసే లక్ష్యంతో కంపెనీ వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ అయిన 'వ్యాపారి దివస్'ని నేడు ప్రారంభించామని ప్రకటించింది. ఏప్రిల్ 03 నుంచి ఏప్రిల్ 09, 2023 వరకు లైవ్ అవుతోంది. ఈ క్యాంపెయిన్ అన్ని ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ స్టోర్‌లు మరియు ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ / మొబైల్ అప్లికేషన్‌లలో స్టేపుల్స్, పర్సనల్, హెూమ్ కేర్, ఫుడ్ మరియు పానీయాలతో సహా అనేక వర్గాలలో అద్భుతమైన డీల్‌లను అందిస్తుంది. 'టూటేగా ఫాయిదే కా రికార్డ్' అనే ట్యాగ్‌లైన్‌తో, డిస్కవరీ జోన్, వ్యాపారి దివాస్ స్పెషల్స్, బై వన్ గెట్ వన్ ఆఫర్, ఫ్లాష్ డీల్స్ తదితర అనేక ఆకర్షణీయమైన ఆఫర్‌లతో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. దీనితో పాటు మొదటిసారిగా, ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ యాప్ మరియు ఇన్-స్టోర్ కొనుగోళ్ల రెండింటిపై సభ్యులకు రూ.9,999 వరకు హామీ ఇవ్వబడిన క్యాష్‌బ్యాక్ ఉంటుంది.